నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 15 | ఏప్రిల్ | 2025 | పేజీలు : 24



## త్రాగు నీటి కోసం.. ఖాళీ బిందెలతో నిరసన

పెద్ద తాడిచెర్ల లో నీటి కోసం ఆందోళనకు దిగిన మహిళలు



2 లో








భారత దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, ఎంపి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



## అణగారిన వర్గాల ఆశా కిరణం
# డాక్టర్ బీఆర్ అంబేద్కర్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: పేద , బడుగు, బలహీన, అణగారిన వర్గాల ఆశా కిరణం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆలో చనలు, ఉద్య మాలు ఇప్పటికి మార్గదర్శకమేనని రాష్ట్ర అట వీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరంగల్ పట్టణంలోని కాశిబుగ్గ జంక్షన్ వద్ద రాష్ట్ర, అటవీ, పర్యావ రణ, దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ మిగతా 2లో..



## పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి

ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

2 లో





8 లో

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి

ఈ నెల 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు

రాఘవపూర్ శివారు జాతీయ రహదారిపై

## ఘోర రోడ్డు ప్రమాదం

లారీ కారు ఢీ

కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి

ముగ్గురి పరిస్థితి విషమం



2 లో

## చెరువులో పడి వ్యక్తి మృతి

2 లో





## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

### ఎంపీ ఈటల రాజేందర్

కమలాపూర్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న పేదరిక నిర్మూలనకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణలో కూడా నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి జెండా ఎగురవేసి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తామని పేర్కొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

మంగపేట, ఏప్రిల్ 14, సూర్య ( మేజర్ న్యూస్ ) : చేపల వేటకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ములుగు జిల్లా మంగపేట మండలంలోని జబ్బోనిగూడెంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొప్పుల నారాయణ (50) అనే వ్యక్తి సోమవారం ఉదయం జబ్బోనిగూడెం గ్రామ సమీపంలోని చెరుపల్లి పెద్ద చెరువు వద్దకు వెళ్లాడని. ఈ క్రమంలో చేపలు పట్టేందుకు చెరువులో వేసిన వల కొప్పుల నారాయణ కాళ్లకు చుట్టుకోవడంతో నారాయణ చెరువులో పడి మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక వైద్యశాల తరలించారు.

## త్రాగు నీటి కోసం.. ఖాళీ బిందెలతో నిరసన

### పెద్ద తాడిచెర్ల లో నీటి కోసం ఆందోళనకు దిగిన మహిళలు



ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన పెద్ద తాడిచెర్లలో పాత పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న బోరు మోటర్ చెడిపేవడంతో నీటి కోసం అల్లాడుతున్నామని సోమవారం పెద్ద తాడిచెర్లలోని సాయినిగడ్డ,పాత పంచాయతీ పరిధిలోని వార్డు మహిళలు తాగునీటి సమస్య పరిష్కరించాలని ఖాళీ బిందెలతో చెడిపోయిన బోరు వద్ద నిరసన తెలిపారు. తమ వార్డులో నెలకున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు మూడు నెలలుగా వినతులు చేస్తున్న పట్టించుకోనే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు విద్యుత్ బోరు చెడిపోయి మరోవైపు మిషన్ భగీరథ వాటర్ సైతం సక్రమంగా సరఫరా కాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెడిపోయిన విద్యుత్ బోరు మరమ్మతులు చేసి త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని లేకుంటే మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అణగారిన వర్గాల ఆశా కిరణం

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్

మొదటి పేజీ తరువాయి..

వాకడే లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్ పూర్, పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లాకలెక్టర్ పి. ప్రావిణ్య , మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ వీరబ్రహ్మాచారి లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం





చారు. కమలాపూర్ మండల కేంద్రంలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అంబేద్కర్ విగ్రహా నికి బిజేపి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అంబేద్కర్ విగ్రహ నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్, జిల్లా కార్యాలయంలో పోలీస్ అధికారులు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర్య అనంతర కాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి , నిరంతరం దేశ ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు.

## రాఘవపూర్ శివారు జాతీయ రహదారిపై

# ఘోర రోడ్డు ప్రమాదం

### కాళేశ్వరం దర్శనానంతరం తిరుగు ప్రయాణంలో ప్రమాదం

### క్షతగాత్రులను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్14,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామ శివారున జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. సీఐ వేణుస్థానికులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. ఆంధ్రప్రదేశ్ అమలాపురానికి చెందిన అనంత లక్ష్మి (70),రాజేశ్వర రావు(75) దంపతులు తమ కుటుంబ సభ్యులతో హైదరాబాద్ లోని గాజుల రామారంలో నివాసముంటుంన్నారు. వీరు కియా కారులో కాళేశ్వరం వెళ్లి దర్శనం చేసుకుని సోమవారం తిరిగి హైదరాబాద్ కు వెళ్ళుచున్నారు.ఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ గ్రామ శివారు జాతీయ రహదారిపై లారీ కారు ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో అనంత లక్ష్మి రాజేశ్వరరావు దంపతుల కుమారుడు శ్రీను(50)కోడలు రమణకుమారి(40)మనుమరాలు అనూష(22)అక్కడికక్కడే మృతి చెందారు. అనంత లక్ష్మి,రాజేశ్వర్ రావు మనుమడు సత్య అరవింద్(25) లకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న డీసీపీ రాజమహేంద్ర నాయక్, సీఐ లు వేణు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సు వినయ్ కుమార్ ఘటన స్థలానికి



చేరుకుని మృతులను మార్టం నిమిత్తం, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.పోలీసులు జేసీబీ సాయంతో రోడ్డుపై పడివున్న కారును తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండాచేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.





# డ్రగ్స్ ని తరిమికొడదాం

### యువతని కాపాడుకుందాం

### మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు

### ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ఏటూరు నాగారం. ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: డ్రగ్స్ ని తరిమికొడదాం యువతని కాపాడుకుందాం. మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు అంటూ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు.ఏటూరు నాగారం మండలంలోనీ రామన్న గూడెం గ్రామంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో డ్రగ్స్. ఫోక్సో పై అవగాహన సదస్సు నిర్వహించారు. శిక్షణ పొందిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు గ్రామంలో తనిఖీ నిర్వహించారూ సందర్భంగాఏ ఎస్పీ శివా ఉపాధ్యాయ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలిమత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దనీ అన్నారు. డ్రగ్స్. పోక్స్ చట్టం.సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు గ్రామాలలో యువతను విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రామన్న గూడెం లో డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు.ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ






అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ అంబేద్కర్. స్వామి వివేకనంద లాంటి మహాత్ములను. ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీఆరోగ్య నష్టంమత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.సామాజిక నష్టం డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది ఆర్థిక నష్టొ డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది. చట్టపరమైన నష్టం డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.ఆత్మహత్య వాంఛ ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్. పోలీస్ సిబ్బంది విద్యార్థులు. యువత తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దానా బస్తాల వితరణ

గణపురం,రూరల్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు హన్మకొండ లోని చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ చంద్రిక రెడ్డి ల కుమారుడు ధ్రువ్ జన్మదినాన్ని పురస్కరిం చుకొని సోమవారం దానబస్తాలను అందజేశారు. మొదట వారి కుమారుడు ధృవ్ జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్యులు యూరాలజిస్ట్ నవీన్ కుమార్ రెడ్డి - గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యారెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు నిర్మల రెడ్డి శశికళ రెడ్డి గణపురం బీజేవైఎం నాయకులు మంద మహేష్ ఆకుల శ్రీనివాస్ మోరె ప్రేమ్ సాగర్₹తదితరులు పాల్గొన్నారు.

## పలుగులలో పోషణ పక్వాడ్



కాళేశ్వరం ఏప్రిల్ 14 ( మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహదేవపూర్ మండలం పలుగుల 1 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు చిరుధాన్యాల గురించి తయారు చేసిన ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మచ్చ శైలజ ఆశ వర్కర్ తల్లులు, పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలిక లు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ కు బార్ అసోసియేషన్ ల ఘన నివాళి




వరంగల్ లీగల్: ఏప్రిల్ 14 :మేజర్ న్యూస్ (సూర్య) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల న్యాయవాదులు అంబేద్కర్ కు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కోర్టులోని అంబేద్కర్ హాలులో సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన కీర్తిని వేనోళ్ళ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ,హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు దండా పంతుల రమాకాంత్, కొత్త రవి, బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, బైరపాక జయకర్, ఇరు జిల్లాల బార్ అసోసియేషన్ ల కార్యవర్గాలు, పలువురు సీనియర్ ,జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు భారీ ర్యాలీ అన్నదానం



గణపురం రూరల్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ వీరయ్య పల్లి గ్రామంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హరిజన కాలనీ నుండి ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి మధుసూదన్ రావు, కావటి రవి పొన్నగంటి మలహర్రావు, కొత్త వెంకటేశ్వర్లు, చెన్నూరి మధుకర్ పొనగంటి సతీష్ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ అంబేద్కర్ యువజన విభాగం నాయకులు పొనగంటి కమలాకర్ ఎరుక సారంగపాణి మిట్టపల్లి గణేష్ , పెరుక రాజకుమార్, అక్కల రాము పెరుక జంపయ్య , బీరెల్లి సంతోష్ పాల్గొన్నారు.



## నేతాజీ సర్వీస్ టీమ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

గీసుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నేతాజీ సర్వీస్ టీమ్ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో 100 కిలోల పెరుగుతో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి 25 వ డివిజన్ కార్పొరేటర్ శిరీష శ్రీమాన్,ఇంతేజర్ గంజ్ సీఐ ఏ.సకుర్ హాజరై మజ్జిగ పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శిరీష శ్రీమాన్ మాట్లాడుతూ వేసవి కాలంలో శరీర ఉష్ణోగ్రత గణనీయంగా పెరిగిపోవటం వలన వడ దెబ్బ తగిలే అవకాశం ఉంటుందని,ఈ వడదెబ్బల వలన భౌతికంగా మాత్రమే కాకుండా,శరీరంలో వివిధ రకాల అవయవాలు,అవయవ వ్యవస్థలు,వాటి విధులు, ముఖ్యంగా నాడీ వ్యవస్థ ప్రమాదానికి గురవుతుందన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ వేసవి సమయంలో క్యారెట్ జీలకర్ర కొత్తిమీర కలిసిన చల్లని మజ్జిగ తాగడం వలన శరీరంలోని వేడిని తగ్గించడంతో పాటు విలువైన పోషకాలను అందిస్తుందని అన్నారు,బాటసారులు, ప్రయాణికులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన నేతాజీ సర్వీస్ టీమ్ వారికీ అభినందనలు తెలిపారు.అనంతరం నేతాజీ సర్వీస్ టీం అధ్యక్షులు మొగసాని శంకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా వేసవికాలంలో నేతాజీ సర్వీస్ టీం మజ్జిగ పంపిణీ పంపిణీ చేస్తుందని,దాతల సహకారం ఉంటే పలు చోట్ల ప్రతి రోజు మజ్జిగ పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతాజీ సర్వీస్ టీమ్ బరుపాటి అనిల్,పవర్ శివాజీ,బెజ్జల కిరణ్,బరుపటి రాజు,మండ సాయి,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి



స్టేషన్ ఘనపూర్ లోమార్మోగిన జై బాపు,

జై భీమ్, జై సంవిధాన్ నినాదాలు

గాంధీ విగ్రహం నుంచి అంబెడ్కర్ విగ్రహం వరకు పాదయాత్ర

దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడు అంబెడ్కర్

మహాత్మా గాంధీ,అంబెడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్14,మేజర్ న్యూస్(సూర్య): శ్రీరాముడు అందరికి దేవుడే కానీ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడు బీఆర్ అంబెడ్కర్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఏఐసిసి,పిసిసి ఆదేశాల మేరకు సోమవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, జిల్లా కోఆర్డినేటర్ లకావత్ దన్వంతితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే స్థానిక గాంధీ విగ్రహం నుంచి అంబెడ్కర్ విగ్రహం వరకు జాతీయ జెండా చేత పట్టుకొని పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీ, అంబెడ్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డా.బి ఆర్ అంబెడ్కర్ భారత దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయాల్లో అందరికీ సమాన అవకాశాలు అందించడానికి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలియజేసారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లతోనే తాను ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదగగలిగానని పేర్కొన్నారు. రిజర్వేషన్ల వల్లనే మనందరికి సమాన అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాలన్నీ అంబెడ్కర్ ప్రపంచ మేధావిగా గుర్తిస్తే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబెడ్కర్ ను ఆ స్థాయిలో గుర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని, కుల వ్యవస్థను పాటిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నది కాబట్టే అంబెడ్కర్ ను గొప్ప నాయకుడిగా చూడలేకపోతున్నారని అన్నారు. భారత దేశంలో రోజు రోజుకు దళితుల పైన, బడుగు బలహీన వర్గాలపైన, మహిళల పైన, మైనార్టీల పైన దాడులు పెరుగుతున్నాయని, గాంధీ , అంబెడ్కర్ అవమానిస్తున్నారని ఇది దేశానికి ఎంత మాత్రం మంచిది కాదని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టడం జరిగిందని స్పష్టం చేశారు.ఆంగ్లేయులతో అహింసా పద్దతిలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీకి దేశంలో ఈ రోజు అవమానం జరుగుతుందని ఇది చాల దుర్మార్గమైన చర్య అని అన్నారు. బాపు వల్లనే దేశంలో ప్రజాస్వామ్యం ఫరిడ విల్లుతుందని ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అంబెడ్కర్ పట్ల బీజేపీ ప్రభుత్వం అవమానించే విధంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళిత, పేద వర్గాల వ్యతిరేక ప్రభుత్వమని ఆరోపించారు. రాజ్యాంగంలోని రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. అంబెడ్కర్



రచించిన రాజ్యాంగంపై దాడి జరుగుతుందని దీనికి వ్యతిరేకంగా మనమందరం కలసి కట్టుగా కేంద్ర ప్రభుత్వ విపరీత వైఖరిని తిప్పికొట్టాల్సిన అవసరం వుందని పేర్కొన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం ఒక పార్టీకో, ప్రాంతానికో సంబంధించింది కాదని ఇది బారత దేశ భవిష్యత్తుకు సంబంధించిన నినాదం అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందని, కాబట్టే కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని బాపు,అంబెడ్కర్ గౌరవాన్ని కాపడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ సైనికుల్లా ముందుకు రావాలని ఎమ్మెల్యే కార్యకర్త లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైరెపర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర కన్వీనర్ చేపూరి చిరంజీవి, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,నీల వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,కిసాన్ సెల్ మండకాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,అంబటి కిషన్ రాజు,ఇనుగాల వెంకటేశ్వరరెడ్డి, నీల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదుల నుండి

## భారత రాజ్యాంగాన్ని కాపాడాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు



నర్సంపేట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ (సూర్య): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అయన విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరికీ అన్ని రంగాలలో సమాన హక్కులు పొందుటకు, అన్ని తరగతుల వారికి ఆర్థిక ,రాజకీయ, సామాజిక న్యాయం చేకూర్చుటకు అంబేద్కర్ తన మేధస్సును ఉపయోగించి రాజ్యాంగాన్ని రచించారని తెలియజేశారని అన్నారు. కుల వివక్షత, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలకు అంబేద్కర్ గురయ్యారని ఇటువంటి రుగ్మతలకు భారత దేశ ప్రజలు గురికాకూడదని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగాన్ని రచించి ప్రజలకు అందజేశారని కానీ బిజెపి ప్రభుత్వం మనువాదాన్ని మరల తీసుకొచ్చి ప్రజల మధ్య వివక్షతలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తుందని అటువంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలోసిపిఎం జిల్లా నాయకులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు కంది కొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి,పట్టణ నాయకులు జగన్నాధం కార్తీక్,బి లక్ష్మి గణిపాక విలియం కేరి, సింగారపు బాబు, దాసరి నరేష్ లక్క రాజు, పైస గణేష్, మోలుగురి రాజు, యాకయ్యా, ఐటిపాముల వెంకన్న,ఎల్లయ్య, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబాసాహెబ్

## అంబేద్కర్ 134వ జయంతి

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 14 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండల కేంద్రంలో భారతదేశంలో మానవ హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు కోకిల శ్రీను ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా జరుపుకున్నారు సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి బిజెపి పార్టీ వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయకుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని సాటిన మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔనత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘన నివాళులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, మహిళ మోర్చ అధ్యక్షురాలు అంకాల దుర్గ కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట సతీష్ గిరిజన మోర్చా అధ్యక్షులు మట్టి రమేష్ మండల ఉపాధ్యక్షులు చిత్తం ఈశ్వరరావు బీజేవైఎం మండల అధ్యక్షులు నోముల శ్రీ కిషన్ మండల నాయకులు రా మెల్ల రాజు, నవీను కుంజా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శనీయుడు అంబేద్కర్

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు, అణగారిన వర్గాల హక్కులకు మార్గ దర్శకుడు, అందరికీ ఆదర్శనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం అంబేద్కర్ చిత్ర పటానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ చిన్న తనం నుండే కుల వ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్త గా ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాౕ ను తన ఆద్వర్యంలో రచించి దిశ నిర్దేశం చేశారని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు డి.ఎస్పి రవీందర్, ఆర్ఐ లు స్వామి, వెంకటనారాయణ, తిరుపతి, ఆర్ఎస్ఐలు సంపత్ రావు, కనకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**-ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి**

**-ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14మేజర్ న్యూస్ (సూర్య): భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి. కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తది తరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్ర



మానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారాభి న్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు.విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం



జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు, బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు, వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు,అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్ పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్, కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పీరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి



సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్,



చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తాం

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు గొవిందు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

పరకాల, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి , పిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, ఏసిపి సతీష్ బాబు, పరకాల సిఐ క్రాంతి కుమార్, మామునూరు సిఐ ఒంటేరు రమేష్,కాంగ్రెస్ పార్టీ నేతలు సోదా రామకృష్ణ, కొయ్యడ శ్రీనివాస్, కట్కూరి దేవేందర్ రెడ్డి





,ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాదారం పిఏసిఎస్ చైర్మన్ నల్లెల్ల లింగమూర్తి, మాజీ కౌన్సిలర్లు ఏకు రాజు, మడికొండ సంపత్, పసుల రమేష్, పోరండ్ల సంతోష్, పంచగిరి జయమ్మ, మాజీ ఎంపిపి టి. స్వర్ణలత, ఒంటేరు రాంమూర్తి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రవళి, పూర్ణచారి, దుప్పటి సదయ్య, బొచ్చు ఆనంద్, చిన్నాల గోనాథ్, ఏకు రమేష్, మచ్చ సుమన్, గండె వెంకటేశ్వర్లు, బండి సారంగపాణి, రేగూరి విజయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---




# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఎన్జీవో డిస్టిక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల**

**గణపురం సంతలో అవగాహన కార్యక్రమం**

గణపురం రూరల్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్జీవో డిస్టిక్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని సంతలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో డిస్టిక్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బలమైన భారతదేశ నిర్మాణం కావాలంటే బాలికలు రక్షింపబడాలని శారీరకంగా మానసికంగా ధ్రుడమవ్వాలి అందుకు బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మికుల నిర్మూలన, బాలికల అపహరణ నిర్మూలనే మార్గమని ర్యాలీ నిర్వహించి ప్ల కార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఆరు నెలల్లోనే ఆగమైన రేవంత్ సర్కార్

**కెసిఆర్ రజోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ప్రారంభం**

**27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలి**

**కార్యకర్తలు రెండు సంవత్సరాలు ఓపికతో ఉండాలి**

**రానున్న రోజుల్లో బీఆర్ఎస్ దే అధికారం**



**గృహలక్ష్మి లబ్ధిదారులకు త్వరలోనే బిల్లుల మంజూరు...కెసిఆర్ పెట్టిన పథకాల పేరు మార్చి రేవంత్ కొత్త కలరింగ్**

**కార్యకర్తలతో కలిసి రజోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన చల్లా ... గంజాయికి అడ్డగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్**

**గంజాయి అమ్మకాలపై గీసుగొండ,సంగెం పోలీసులు నిఘా పెంచాలి: మాజీ ఎమ్మెల్యే - చల్లా ధర్మారెడ్డి**



గీసుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య): రేవంత్ మాయమాటలతో బిఆర్ఎస్ ప్రభుత్వం నష్టపోయిందని,భారతంలో పంచ పాండవులు పాచికలతో మోసపోయినట్లు, రామా యణంలో సీతారామ లక్ష్మణులు మాయలేడికి మోసపోయినట్లు,రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలతో పార్టీకి నష్టం జరగడంతో పాటు ప్రజలు మోసపోయారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం గీసుగొండ మండలంలోని పి.డి.ఆర్. గార్డెన్స్ లో సంగెం,గీసుగొండ మండలాలతో పాటు జి డబ్ల్యూ ఎం సి పరిధిలోని 15,16,17 డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ముందుగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు.ఎందుకు కాంగ్రెస్ కు ఓటువేశామా అని ప్రజలు బాధపడుతున్నారని,గ్రామాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు తిరిగే పరిస్థితి లేదని,ప్రజలు ఆరు గ్యారంటీలపై ఎవరిని అడిగిన సమాధానం చెప్పలేక పారిపోతున్నారని అన్నారు.సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో వ్యతికత మూటకట్టుకుందని, ఓడిపోతామనే భయంతో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించడంలేదని ఆరోపించారు.కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉందని,కానీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ఏనాడు ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు.దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి పారదర్శకంగా ప్రజలకు చేరవేసిన ఘనత కేసీఆర్ దే నని,కనుమరుగవుతున్న కులవృత్తులను ప్రోత్సహించి ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారని ,నాడు రైతన్నకు అండగా కేసీఆర్ నిలిస్తే..నేడు రేవంత్ రెడ్డి రైతు వేసిన పంటకు నీళ్ళిస్తలేరని, కుట్రపూరితంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి పొలాలకు గోదారి నీళ్ళిచ్చి,మిషన్ కాకతీయతో చెరువులు నింపి,మిషన్ భగీరథతో ఇంటింటికి



నల్లా నీళ్లిచ్చిన అపరభగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు.దేశానికే తలమానికంగా నిలిచేలా కేసీఆర్,కేటీఆర్ సహకారంతో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమను నియోజకవర్గంలో స్థాపించామని,కానీ నేడు అందులో కంపెనీల స్థాపన నుండి పనిచేస్తున్న వారిని తొలగించి కాంగ్రెస్ కార్యకర్తలకు పెడుతున్నారని,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కొంతకాలం ఓపిగ్గా ఉండాలని సూచించారు.రానున్నది బిఆర్ఎస్ పార్టీ రోజులేనని తెలిపారు,ఈ నెల 27 తేదీన హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు ప్రతి గ్రామంలో పండుగల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సభకు వచ్చే పార్టీ శ్రేణులకు ఎండతపాన్ని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ,వాటర్ బాటిల్స్ అందేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఇంతకాలం పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి మోసంచేసి పార్టీలు మారినవారిని ఎట్టిపరిస్థితుల్లో తిరిగి తీసుకునేది లేదన్నారు.కేసీఆర్ హాజరయ్యే రజతోత్సవ సభతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు.అసలు కేసీఆర్ తెలంగాణ తెకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేటోడా అని ప్రశ్నించారు.కేసీఆర్ పేరు తీయకుండా రేవంత్ రెడ్డికి పొద్దుగడవదని,ప్రజలు మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని,వచ్చేది మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్త చేశారు.కాగా కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ గంజాయి కి అడ్డాగా మారిందని, గీసుగొండ,సంగెం పోలీసులు నిఘా పెంచి గంజాయిని అరికట్టాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, గీసుగొండ మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు,మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్,మాజీ ఎంపీపీ ముంత కలావతి రాజయ్య,గోలి రాజయ్య,గుర్రం రఘు,కార్పొరేటర్లు సుంకరి మనీషా శివ కుమార్,గద్దె బాబు,యూత్ నాయకులు బాలకృష్ణ, సిరిసే శ్రీకాంత్,కోట ప్రమోద్,మంద రాజేందర్,మున్నా,సంగెం,గీసుగొండ,15,16,17 డివిజన్ల మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు, సొసైటీ,మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, మండల,గ్రామ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,కమిటీ సభ్యులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 5వ బెటాలియన్ అంబేద్కర్ జయంతి వేడుకలు

గోవిందరావుపేట, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ సూర్య): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని 5వ బెటాలియన్ టీజీఎస్పి లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వేణుగోపాల్ రెడ్డి డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవితానికి సంబంధించిన విశేషాలు, రాజ్యాంగంలో చేసిన విప్లవాత్మక మార్పులపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. డా. అంబేద్కర్ భావజాలాన్ని ప్రతిబింబించే జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, సమానత్వం, సామాజిక న్యాయం విద్యా ప్రాధాన్యతలపై ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.




## నాటు సారా తయారుచేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్): ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నాటు సారా(గుడుంబా)ను తయారుచేసినా, ప్రజలకు విక్రయించినా అటు వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 2024 జనవరి నుండి డిసెంబర్ వరకు నాటు సారా తయారుచేసిన, సరఫరా చేసిన, విక్రయించే వారి పైన 184 కేసులు నమోదు చేశామని, 3023 లీటర్ల నాటుసారా(గుడుంబా) స్వాధీనం చేసుకున్నామని, అట్టి కేసులలో 216 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. అలాగే 2025 జనవరి నుండి ఏప్రిల్ 10 వరకు వరకు నాటు సారా(గుడుంబా) తయారుచేసిన, సరఫరా చేసిన, విక్రయించే వారి పైన 62 కేసులు నమోదు చేశామని, 1426 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని, అట్టి కేసులలో 62 మందిని అరెస్టు చేశామని తెలియజేశారు. ఎవరైనా అక్రమంగా, నాటు సారా (గుడుంబా) ను తయారుచేసిన, సరఫరా చేసినా, విక్రయించినా వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రజలు నాటు సారా (గుడుంబా) పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని, నాటుసారా (గుడుంబా)తాగి ప్రజలు తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని, ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్ పిలుపునిచ్చారు. ఎవరైనా ఇటువంటి నేరాలకు పాల్పడితే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని సూచించారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



టేకుమట్ల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పీడిత ప్రజల అందరివాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం బిఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, గర్మిళ్ళపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చిన్న వయసులోనే అనేక చోట్ల అవమానాలకు గురై, కులవృక్షత అంటరానితనానికి గురై, అత్యున్నత విద్యనిభ్యసించి ప్రపంచ మేధావిగా ఘన కీర్తి పొందిన మహానీయుడని, ఆయన ఆలోచనలు ఆశయాలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటిస్తూ, రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు దాసారపు సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, ఎంపీటీసీల పోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వంగ నరేష్, బోండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వ్యక్తిత్వం ఆదర్శప్రాయం

### ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ మెంబర్ - నమిండ్ల చిన్న స్వామి

### ఎఫ్.సి.ఐ గోదాం వద్ద ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



గీసుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని,ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్,దళితరత్న నమిండ్ల స్వామి అన్నారు.సోమవారం గొర్రెకుంట మండలం ఎఫ్.సి ఐ గోదాముల జంక్షన్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళితరత్న నమిండ్ల చిన్న స్వామి హాజరై అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎఫ్సీఐ గోదాం జంక్షన్ వద్ద ఆ మహనీయుని వేడుకను ఘనంగా జరుపుకుంటామని,ఇక్కడ ఎక్కువగా హమాలీ,బార్దాన్,ఆటో కార్మికులు,తాపీ మేస్త్రి కార్మికుల ఎక్కువ ఉంటారని తెలిపారు.త్వరలో ఎఫ్సీఐ జంక్షన్ వద్ద అంబేద్కర్ కమిటీ సభ్యులతో కుల సంఘాలతో కలిసి ఎఫ్సీఐ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుట కోసం వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు ఈసంపల్లి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు సాంబయ్య, కార్యదర్శి కరుణాకర్, సహయ కారదర్శి నర్మేట స్టీవెన్,కోశాధికారి ఈసం పెల్లి అరుణ్ కుమార్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

#### అంబేద్కర్ విగ్రహ కమిటీ ఎన్నిక

అంబేద్కర్ విగ్రహ కమిటీ ఎన్నిక గౌరవ అధ్యక్షులు నమిండ్ల చిన్న స్వామి ఆద్వర్యంలో జరిగింది.నూతన అధ్యక్షులుగా నర్మెట్ట స్టీవెన్,ఉపాధ్యక్షులు చిన్నపాక రాకేష్,ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి కరుణాకర్,అధికార ప్రతినిధి ఈసంపల్లి శ్రీనివాస్,కోశాధికారి ఈసంపల్లి అరుణ్ కుమార్ ఎన్నికయ్యారు. కమిటీ మెంబర్స్ గా రంజిత్, విజయ్,స్వామి, యాకయ్య,ఎండి షాకీర్,ఎండి ముషాక్,ఎండి బాబా,సదానందం, శ్రావణ్, మికాయన్, సదానందం, రమేష్,ఎల్లయ్య,రమేష్,మొగిలి,రాజు, రమేష్,ప్రవీణ్ ,ప్రణయ్,ప్రభాకర్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

మహాదేవపూర్ ఏప్రిల్ (14 మేజర్ న్యూస్ సూర్య):మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ , అధ్యక్షులు అక్బర్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు అశ్రర్ ఖురేషి కటకం అశోక్ మండల ప్రధాన కార్యదర్శి శంకరయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు కోట సమ్మయ్య మోతే సాంబయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ దాగం సంతోష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేడ్కర్ చేసిన కృషిని మరువలేనిదని అన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఆయన స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని.ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. అణగారిన వర్గాల కోసం



జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల,పట్టణ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,ఎస్సీ సెల్ బిసి సెల్, మైనార్టీ సెల్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



కాళేశ్వరం ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ సూర్య) : మహాదేవపూర్ మండలా కాళేశ్వరంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అంబేద్కర్ గ్రామ శాఖ అధ్యక్షులు సకినారపు సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కామెడీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మోగాని అశోక్, కాలేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు మంగాయి లక్ష్మణ్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.

## అంబేద్కర్ అందరివాడు.!

### ఎన్ హెచ్ ఆర్సీ ఆధ్వర్యంలో అంబెడ్కర్ 134వ జయంతి వేడుకలు



మల్హార్, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ మేధావి ,బారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ అందరివాడని ,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేషనల్ హ్యూ మన్ రైట్స్ కౌన్సిల్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ముడుతనపెల్లి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో అంబె డ్కర్ 134వ జయంతి వేడుకలు ఎన్ హెచ్ ఆర్సీ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం మాట్లాడారు అంబెడ్కర్ ఆశయసాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమసమాజ నిర్మాణానికి, స్వేచ్ఛ, సమా త్వం పెంపొందించడానికి అంబెడ్కర్ సిద్దాంతాలు, ఉపయోగపడతాయన్నారు. బారత రాజ్యాంగ నిర్మాత,బారత తొలి న్యాయశాఖ మంత్రిగా ఎన్నో సేవలందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్సీ సభ్యులు చొప్పరి రాజయ్య, గుగ్గిళ్ల రాజ్ కుమార్,ఇందారపు రామస్వామి,ఇందారపు సాగర్,తాండ్ర సామ్యేల్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

### జనగామ కరుణాకర్ రావు

### ఆదర్శ పాఠశాలలో అలరించిన వార్షికోత్సవ వేడుకలు

కాటారం, ఏప్రిల్ 14 , మేజర్ సూర్య న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కర్ణాకర్ రావు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని ఆదర్శ





హై స్కూల్ లో నిర్వహించిన 36వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఈ సందర్భంగా చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. యూకేజీ విద్యార్థులు ప్రీస్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. గత 35



ఏళ్లుగా గ్రామీణ ప్రాంతంలో ఉత్తమ విద్యనందిస్తూ ఎంతో మంది విద్యార్థులను దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో నిలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి  కొండా సురేఖ**

**అగ్ని మాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి**

**ఈ నెల 14 నుండి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు**

వరంగల్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ సూర్య:  అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం  అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ, శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్  రెస్పాన్స్ ఎమర్జెన్సీ , సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యం లో వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో రూపొందించిన పోస్టర్ ను, కరపత్రాన్ని మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అతి చిన్న నిప్పురవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం,






ఆస్తి నష్టం కలిగించవచ్చని, దేశసంపద ధ్వంసం కావచ్చని తెలిపారు. అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు.  ఏదైనా అగ్ని ప్రమాదము సంబంధించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరికట్టొచ్చని  ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక  విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని తెలిపారు. నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపధ్యం లో  అగ్ని ప్రమాదాలు సంబంధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడపత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్ భోగి సువర్ణ సురేష్  దిడ్డి కుమారస్వామి డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్ ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు జమేధార్ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 15 మేజర్ న్యూస్:బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఆయనఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్



రాహుల్ శర్మ లు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్  బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసారనీ, ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించారని అన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు.  మహానీయులను స్మరిస్తూ. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. భావితరాలకు అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసి యావత్ ప్రపంచానికి బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు.







# అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**అదనపు ఎస్పి బోనాల కిషన్**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య:అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు ఎస్పి బోనాల కిషన్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఎస్పి కిరణ్ ఖరే  ఆదేశాలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏ.ఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ ఘన నివాళులర్పించారు. అనంతరం అదనపు ఎస్పి  బోనాల కిషన్  మాట్లాడుతూ డాక్టర్  బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేసారనీ, ఎలాంటి అవకాశాలు లేని కాలంలో ఉన్నత చదువులు చదివి, విదేశాల్లో విద్యను అభ్యసించారని అన్నారు.  అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు.  ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు,  ఇన్స్పెక్టర్ లు వెంకటేశ్వరరావు, నరేష్, కిరణ్, నగేష్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పోలీసు  సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరు

### 15వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు - ల్యాదల్ల ప్రభాకర్



గీసుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని 15వ డివిజన్ బిజెపి అధ్యక్షులు ల్యాదల్ల ప్రభాకర్ అన్నారు.సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని గొర్రె కుంట,మొగిలి చర్లలో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ 15 వ డివిజన్ అధ్యక్షులు ల్యాదెల్ల ప్రభాకర్ పూలమాలవేసి నివాళులర్పిచారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు,జిల్లా కౌన్సిల్ బిల్లా రమేష్,రాధారపు శివకుమార్,జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆడెపు రమేష్,సీనియర్ నాయకులు స్వామి,కునమల్ల రవి, రాధారపు మల్లికార్జున్,శ్రీపతి వేణు, పాలకుర్తి రాజేష్ గౌడ్,గుండబోయిన రంజిత్,పిల్లల రవీందర్ గౌడ్,జల్లా నాగారాజు,బందెల రేణుక, మందకొర్నేలు, నారెళ్ళ రాములు,కందుల రవి వర్మ, ల్యాదెల్ల సంధ్య,కొట్టే భవాన,గబ్బిట శ్రీనివాస కుమారస్వామి,గుండెబోయిన శివ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరి వాడు

### 16వ డివిజన్ కార్పొరేటర్ - సుంకరి మనీషా శివకుమార్




గీసుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మహానగర పాలన సంస్థ 16వ డివిజన్ ధర్మారంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ సమ సమాజం కోసం పరితపించారని, సమాజంలోని అన్ని రంగాల అభ్యున్నతికి రాజ్యాంగం ద్వారా హక్కులను ,రాజకీయ8 ఆర్థిక అవకాశాలను అందించారు, అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరికీ చెందినవాడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మరియు యువత పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల పట్ల హర్షం



పర్వతగిరి (ఏప్రిల్ 14) సూర్యా న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య , జిల్లా కో కన్వీనర్ జంగిల్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సామాజిక న్యాయమైనటువంటి ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేయడం ఎంతో సంతోషకరమని డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలకు అనుగుణంగా ఈ జీవో విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సీలలో 59 కులాలను మూడు గ్రూపులుగా చేసి సామజిక న్యాయాన్ని అమలుచేసారని అన్నారు. ఈ వర్గీకరణ అమలుకై నిరంతరం 30 సంవత్సరాలు కృషి చేసిన మంద కృష్ణ మాదిగ గారికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణకు మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలకు , సంఘులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ

జఫర్ ఘడ్, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అదేవిధంగా తిమ్మంపేట జఫర్గడ్ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాలతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జ్ వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి మండల కేంద్రంలో రామాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘన పై నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు అన్నం బ్రహ్మ రెడ్డీ, అన్నెబోయిన బిక్షపతి, గుజ్జరీ రాజు గ, తాజా మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ జడ్పీటీసీ లు ఇల్లందుల బేబీ శ్రీనివాస్ , బానోత్ రాజేష్ నాయక్, మా మాజీ ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, కాంగ్రెస్ మండల నాయకులు బజ్జూరి మణికాంత్, మార్కెట్ డైరెక్టర్లు,ఇల్లందుల బాబు, బానోత్ సురేష్ నాయక్ ,అసియా బేగం, మాజీ సర్పంచులు గాదపాక అనిత సుధాకర్ బాబు, జ్యోతి యాకయ్య, ఇల్లందుల మొగిలి, కుక్కల సారంగం, డాక్టర్ సోమనారాయణ, పో రెడ్డి సత్యనారాయణ రెడ్డి, కడియం యువసేన జిల్లా అధ్యక్షులు ఎల్మ కంటి నాగరాజు, కుల్ల రాజు, తాటికాయల రాజేందర్, పొన్నాల నాగరాజు, జైపాల్ రెడ్డి, నీలం రాజయ్య, భూక్య దేవేందర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మల్హార్ కు ఫ్రీజర్, వైకుంఠ రథం మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు



మల్హార్, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలానికి నూతన ఫ్రీజర్ తో పాటు నూతన వైకుంఠ రథం మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహరల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు భూపాలపల్లి జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ దండు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అనారోగ్య కారణాల తో ఎవరైనా మరణిస్తే వారి బంధువులు వచ్చే వరకు పార్దివ దేహాన్ని భద్రపరచటం ఖర్చు తో కూడుకున్నాది కావటం తో పేద ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు అని అన్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని మంథని నియోజకవర్గం లోని ప్రతి మండలానికి ఒకటి ఫ్రీజర్ తో పాటు వైకుంఠ రథం మంజూరు చెపించి జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబుకు ధన్యవాదములు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితెల రాజయ్య, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి మలహాల్ రావు హర్షం వ్యక్తం చేశారు.జ

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్



టేకుమట్ల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నతమైన రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి, బిఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో బీఎస్పీ మండల అధ్యక్షులు రవి వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి, బిఎస్పి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్న వయసునుండే కుల వివక్షతను ఎదుర్కొన్నాడని, పట్టుదలతో ఉన్నత చదువులు చదివి ప్రపంచ దేశాలు కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించాడని, కుల మతాలకతీతంగా అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం, ఓటు హక్కు కల్పించారని, ఓటు అనే వజ్రాయుధంతో భారతదేశంలోని ప్రతి వ్యక్తి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వై ఎస్ జిల్లా కార్యదర్శి మారేపల్లి కొమురయ్య, ఏ వై ఎస్ మండల నాయకులు మాడుగుల వీరయ్య , అరకొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

పర్వతగిరి( ఏప్రిల్ 14 ) సూర్య న్యూస్: పర్వతగిరి మండలకేంద్రం అల్లూరి సెంటర్లో అల్లూరి యువసేన సేవవసమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి, పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత పటిష్ఠ మైన ప్రజాస్వామ్యానికి పునాది వేసి ప్రపంచంలో కెల్లా దృఢమైన రాజ్యాంగాన్ని నిర్మించిన బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న భారతదేశ ముద్దుబిడ్డ, భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనది అన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాలని తలెత్తుకుని గౌరవంగా నిలిచేలా చేసిన డాక్టర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు,ఆయన చూపిన బాటలో నిరంతరంగా ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యూత్ అధ్యక్షులు నాగుల రాజు, ఉపాధ్యక్షులు మాడుగుల అఖిల్, ప్రధాన కార్యదర్శి చీదురు శంకర్, పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదురకొల నాగరాజు,మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి, చెన్నూరి కుమారస్వామి, నీరటి సంపత్, బోనగిరి దుర్గేష్, రమేష్, చిదురు మల్లేష్,



యూత్ సభ్యులు ప్రదీప్, రాజు, శంకర్, ప్రకాష్, పృద్వి, శ్రీకాంత్, రాహుల్, సారయ్య, మంత్రాల సాయిలు, పటేల్ నవీన్, మస్తాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబెడ్కర్ జయంతి వేడుకలు



స్టేషన్ ఘనపూర్,ఏప్రిల్14,మేజర్ న్యూస్(సూర్య): డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ మండలం పామునూరు గ్రామంలో వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర దళిత నాయకులు కలకోల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాదిరెడ్డి డాక్టర్ కరుణాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు ఇనుగాల యుగంధర్ రెడ్డి,బీఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఇనుగాలనసంపత్ రెడ్డి హాజరై అంబెడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని అన్నారు.అదేవిధంగా జయంతి, వర్ధంతి వేడుకల సందర్భంగా ఫస్ట్ ర్యాంక్ నిరుపేద విద్యార్థులకు, వితంతువులకు చేయూతనిచ్చిసహాయ సహకారాలు అందించే లా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర దళిత నాయకులు కలకోల యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించారని పేర్కొన్నారు.అందులో ఎస్సీ, బీసీ,మైనార్టీ బహుజనుల కొరకు ఓటు హక్కును కల్పించారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కావాలని పోరాటం చేసి వాటిని రాజ్యాంగంలో పొందు పరిచారన్నారు. బీసీలకు 27శాతం,ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7 శాతం రాజ్యాంగం లో రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు.అంటరాని తనం నిర్మూలన జరగాలన్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి రాజ్యాంగం రూపొందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కలకోల యాకయ్య , బాల్లే కొమురెల్లి, కలకోల యాకస్వామి,రాజశేఖర్ ,శ్రీను, కలకోల దాస్, అంగన్వాడి టీచర్,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



టేకుమట్ల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల కేంద్రంలోని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా అందించిన రిజర్వేషన్ల ఫలాల ద్వారానే అనేక రంగాలలో ప్రతి ఫలాలు అనుభవిస్తున్నామని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్న వయసులోనే అంటరానితనానికి గురై, అనేక అవమానాలను ఎదుర్కొంటూ ఉన్నత చదువులు చదివి ప్రపంచ దేశాలు గర్వించదగ్గ భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశ ప్రజలకు పలు సంక్షేమ అభివృద్ధి పథకాల పొలాలు అందే విధంగా రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అని ఆయన అన్నారు. ఆయన ఆలోచనలు ఆశయాలను ఎల్లవేళల కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కూర సురేందర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు బట్టల మొగిలి,



బిజెపి మహిళ మండల నాయకురాలు నల్ల సునీత రెడ్డి, దానవీన కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## భాజపా ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

రేగొండ, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండల కేంద్రంలో డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సోమవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జన్నే మొగిలి హాజరయ్యారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటు కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు,జిల్లా నాయకులు కాంతాల నారాయణరెడ్డి, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, మండల నాయకులు ఉప సర్పంచ్ నీరటి రంజిత్, సామల సంతోష్, బండి మహేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గాలిఫ్, బీజేవైఎం మండల అధ్యక్షులు దయ్యాల కిరణ్, బీజేవైఎం జిల్లా నాయకులు గుర్రం రమేష్, మాత శంకర్, రిసోజు శివరాజు, క్యాతం నాగరాజు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సంపత్, ఆదిరెడ్డి, నేరెళ్ళ శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జార్జి రెడ్డి వర్ధంతి వేడుకలు



కాటారం, ఏప్రిల్ 14, మేజర్ సూర్య న్యూస్: మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడడమే జార్జి రెడ్డికి అర్పించే నిజమైన నివాళి గాని యు వై ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్కల బాపు మాట్లాడుతూ కామ్రేడ్ జార్జి రెడ్డి పిడి ఎస్ యు రాష్ట్ర నాయకుడిగా కొనసాగుతూ విద్యా వ్యవస్థ పై విద్యార్థుల వసతి గృహాల నిర్వాణపై నిత్యం పోరాటాలు చేస్తూ జార్జి రెడ్డి అమరుడైనట్లు గుర్తు చేశారు. జార్జి రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో విద్యను అభ్యసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హక్కులకు పోరాడి అమరుడైన విద్యార్థి నాయకునికి జోహార్ అర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు కామ్రేడ్ మంతెన టోని, కలవల సమ్మయ్య,కళ్లెం రమేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విముక్తి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బిఆర్ అంబేద్కర్

### మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్

టేకుమట్ల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడత ప్రజల విముక్తి కోసం, కుల నిర్మూలన కోసం కృషిచేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలోని



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమానికి మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విద్యార్థి దశ నుంచి అనేక అవమానాలు అంటరాని తనం కుల వివక్ష ను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తి అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఓటు హక్కును కల్పించి, ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి సమర్థవంతమైన నాయకుల్ని ఎన్నుకునే గొప్ప సదవకాశాన్ని భారత ప్రజలకు అందించి ప్రపంచ దేశాలు మెచ్చుకోదగ్గ భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర లా నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వై ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, బి ఎస్ పి రాష్ట్ర ఈ సి మెంబర్ సంగి రవి, ఏ వై ఎస్ జిల్లా కార్యదర్శిలు మారపల్లి కొమురయ్య, గుర్రపు రాజేందర్,ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు



సంగి రవి, బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ , కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, బీఎస్పీ మండల అధ్యక్షులు సంగి రవివర్మ, అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు పాల శంకర్, మాడుగుల వీరయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహోన్నతుడు బిఆర్ అంబేద్కర్

### ఆయా పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

మల్హర్, ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన బీఆర్ అంబేద్కర్ మహోన్నత నాయకుడని ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్, వివిధ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మండలంలోని కాంగ్రెస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ ఆయా సంఘాల నాయకులు వేరు వేరుగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అంబేద్కర్ త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య, పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, కాంగ్రెస్ యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, రాజు నాయక్, ఎస్టీ సెల్ కార్యదర్శి లాకావత్ సవేందర్, బిజెపి మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ పటేల్, గంగాధరి సమ్మయ్య, సతీష్ రెడ్డి, అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు జనగామ బాపు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, తాండ్ర దినేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాండ్ర మల్లేష్, ఇందారపు చంద్రయ్య, కేసారపు చంద్రయ్య, ఇందారపు ప్రభాకర్, నారమల్ల నవీన్, యూత్ నాయకులు గుగ్గిళ్ల రాజ్ కుమార్, ఇందారపు సిద్ధు, మాజీ వార్డ్ సభ్యులు కుంట సదానందం, సిద్దుల ఓదెలు, విగ్రహా కమిటీ నాయకులు ఎడ్ల తుకారం, వేల్పుల వెంకటేష్, కోండ్ర సారయ్య, పోచయ్య, మల్లేష్ చరణ్, వంశీ, శశి, పవన్ ఆయా పార్టీల, ప్రజా, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి బిఆర్ అంబేద్కర్

### బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ - గట్టికొప్పుల రాంబాబు

### 16వ డివిజన్ అధ్యక్షురాలు-జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్

### ధర్మారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



గీసుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య); ప్రపంచ మేధావి,దార్శనికుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు.సోమవారం మండలంలోని 16వ డివిజన్ ధర్మారంలో డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాం బాబు హజారే అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని,అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగకుండా వారి పార్థివదేహాన్ని ముంబై కి విమానంలో తరలించే క్రమంలో ఛార్జీల బిల్లులు సైతం చెల్లించాలని అంబేద్కర్ సతీమణికి బిల్లులు పింపిన నీచాతి నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆరోపించారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు,ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందని,భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము గార్లను రాష్ట్రపతి చేసింది,అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బీజేపీ కృషి చేసిందని అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు,27 మంది ఓబీసీలకు,8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందని,అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందని ,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డా.బీఆర్ అంబేద్కర్ కృషిని, గౌరవించుకుంటూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం 'పంచతీర్థాలుగా' వాటిని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్ది దేశ ప్రజలంతా ఆ ప్రాంతాలను సందర్శించి నివాళులర్పించే విధంగా అభివృద్ధి చేశామని తెలిపారు.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోందనీ నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోం దనీ,ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం బీజేపీ పునరంకితమై పనిచేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు సుంకరి రాజు,స్థానికు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి



గీసుగొండ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ గీసుగొండ మండల అధ్యక్షులు చోక్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కూతురు రాజు,పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్కా ప్రసాద్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నిమ్మగడ్డ జాన్ విక్రమ్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్,అల్లం కేదారి,ఏడాకుల రాజిరెడ్డి,గడ్డమీది బాలరాజు, లక్ష్మయ్య, కుమార్,ఆరకట్ల ప్రవీణ్,ఆకుల వెంకన్న,ఎం బాడీ రాజశేఖర్,నాయకోటి మోహన్ రావు,కత్తి వెంకటేశ్వర్లు,ముల్కా సత్యనారాయణ,ప్రదీప్,మహిళా మోర్చా నాయకురాలు కత్తి హేమలత,కర్ణకంటి రజిత,డోల స్వామి,గీసుకొండ బూత్ అధ్యక్షులు చాపర్తి నవీన్,కోట అనిల్, కోట ఏలియ,పాకనాటి శ్రీకాంత్,చాపర్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### టేకుమట్లలో ఘనంగ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య

టేకుమట్ల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను కొనసాగించాలని ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అద్యక్షతన ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మల్లయ్య తో పాటు పలువురు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ విద్యార్థి దశ నుంచి అనేక అవమానాలు అంటరాని తనం కుల వివక్ష ను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తి అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఓటు హక్కు కల్పించారన్నారు. అట్టడుగు వర్గాల ప్రజల చీకటి బ్రతుకులో వెలుగులు నింపిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. కుల మతాలకు అతీతంగా అందరినీ చైతన్య వంతులను చేశారని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని చెప్పారు దేశానికి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి ఆ మహనీయున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ఇ సి మెంబర్ సంగి రవి, ఎంపీటీసీల పోరం మండల మాజీ అధ్యక్షుడు సంగి రవి, అంబేద్కర్ వాదులు దాసారపు సదానందం, దొంతుల శ్రీనివాస్, శాస్త్రాల కిరణ్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల నాయకులు మాడుగుల విరయ్య పారనంది రాములు దామోదర్ రామక్రిష్ణ గౌడ్ రేణిగుంట్ల సంపత్, బండి రవీందర్, మాదం కొమరయ్య, నాంపల్లి వీరేశం పాల్గొన్నారు.







## మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### ప్రధాన రహదారి వెంట భారీ ర్యాలీ

గణపురం రూరల్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బొల్లి బాబు మాదిగ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, కళాకారుడు కవి గాయకుడు ఇంజపెల్లి శ్రీనివాస్ కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సైదులు మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవఅధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం డీలర్ దూడపాక శ్రీనివాస్ తిక్క రాధాకృష్ణ దూడపాక దుర్గయ్య వికలాంగుల సంఘం అధ్యక్షులు సున్నాయిల వెంకటేష్ ఎల్కటి సాంబయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ లాదల బిక్షపతి ఆలూరి రాజు ఇంజపెల్లి శంకర్, ముప్పిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలనూ కొనసాగిస్తాం

### ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



రాయపర్తి, ఏప్రిల్ 14(మేజర్ న్యూస్ సూర్య): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ తోపాటు మండలం లోని మైలారం కొలనుపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక సంస్కర్త,భారతరత్న డా.బీఆర్ అంబే ద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలనూ రూపుమాపీ మాతృభూమి శ్రేయస్సు కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు, ఆయన నిర్మించిన భారత రాజ్యాంగంతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు విద్యా ఉద్యోగ అవకాశాలు అందుతున్నాయి అన్నారు ఆ మహనీయుడి ఆశయాలను కొనసాగిస్తామని, సామాజిక న్యాయం, సమానత్వ సాధన కోసం ఆయన ఆదర్శాలను అనుసరించాలని అన్నారు.అంబేడ్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, గబ్బెట బాబు,ఉల్లెంగుల నర్సయ్య, చిర్ర మల్లయ్య, మచ్చ రమేష్, గారే బిక్షపతి,రామా నాయక్, ఎస్.కె రఫిక్, ఎండి మహిముద్, నర్సింహా మూర్తి, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



### చిల్పూర్ గుట్ట చైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్14,మేజర్ న్యూస్(సూర్య):డా.బీఆర్ అంబెడ్కర్ జయంతిని సందర్భంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం జనగామ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో మండల ఇంచార్జ్ బూర్ల శంకర్ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు.సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట చైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ పాల్గొని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను పట్టుకుని గాంధీజీ,అంబేడ్కర్,రాజ్యాంగం చిత్రపటాలను చేత భూని వీధులన్ని మార్మోగెలా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలతో పాదయాత్ర చేశారు. అనంతరం అంబెడ్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీధరరావు,సురేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరి కృషి ఉండాలని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మహాత్మా గాంధీ అయితే దేశానికి



అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించింది బాబా సాహెబ్ అంబెడ్కర్ అని కొనియాడారు. ఆయన ప్రపంచ మేధావిగా గుర్తించడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీ ఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మండల నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గోవిందరావుపేట, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ సూర్య): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగన్ని రాసిన గొప్ప వ్యక్తి పేద ప్రజల ఆశ జ్యోతి అంబెడ్కర్ అని బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా హైదరాబాద్ లో అంబెడ్కర్ అతి పెద్ద విగ్రహం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆలూరు శ్రీనివాసరావు, గోవిందరావుపేట మాజీ ఉప సర్పంచ్ అలమనేని హనుమంతరావు, మండల అధికార ప్రతినిధి భూరెడ్డి మధు, మండల మహిళా మండల అధ్యక్షురాలు బత్తుల రాణి, మండల ఉపాధ్యక్షుడు చుక్కగట్టయ్య, గోవిందరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు అక్కినపల్లి రమేష్, పస్రా గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్ చారి, రాఘవపట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు కంటెం నాగేశ్వరరావు, నాయకులు కందుల ఇంద్రారెడ్డి, కంపాటి కృష్ణ , కీర్తి రవి, చలమల్ల ఐలయ్య, ఎండి ఫక్రుద్దీన్, పురుషోత్తం చారి, మునిగాల వెంకన్న, గోదా కనకయ్య, గూడూరు శ్రీనివాసరావు, పాడియ మల్లేష్ నాయక్, ధారావత్ పున్నం, కొండి రమేష్ , ప్రకాష్ రెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు.





కొత్తగూడ ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ ( సూర్య)కొత్తగూడ మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజునమహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల ప్రశాంత్ యాదవ్, జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా నోముల ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ. నాపై ఇంతమంది ప్రేమ చూపి కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల నాయకులకు గ్రామ కమిటీ నాయకులకు నా ప్రియ మిత్రులందరికీ కృతజ్ఞతలుఅని ఇలాగే ఎల్లప్పుడు మీ ఆశీర్వాదాలు నాపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

### అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు



పెద్దవంగర, ఏప్రిల్ 14, (సూర్య న్యూస్)భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం పెద్దవంగర మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ నవభారత నిర్మాత బిఆర్ అంబేద్కర్ అని ప్రజాస్వామ్యంలో ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించినటువంటి మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడుతూ,, ఆయన యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాటోత్ శంకర్, సాయిని ఝాన్సీ, జలగం ఆనంద్, కటోజ్ భాస్కర్, కోట కుమార్ తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నారాయణరెడ్డి



శాయంపేట, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన అడ్వాకెట్ తోట పరమేశ్వర్ తండ్రి తోట లింగమూర్తి ఇటీవల అనారోగ్యం తో చనిపోవడంతో మాజీ జెడ్పిటిసి వంగళ నారాయణరెడ్డి సోమవారం అడ్వాకెట్ పరమేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించి లింగమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనో ధైర్యంగా ఉండాలని కోరారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రాజు, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, సామల ధనుంజయ్, రేగుల మహేందర్, పుచ్చ రాజమౌళి, మామిడి భాస్కర్, కుమారస్వామి,గోలీ జైపాల్ రెడ్డి, కల్లెపు మురళి,మాసు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్**

భీమదేవరపల్లి, ఏప్రిల్ 14(మేజర్ న్యూస్ సూర్య):భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాణ చట్టాల అమలులో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. ఆయన అత్యంత పేదరికంలో పుట్టి చిన్నతనంలో ఎన్నో కష్టాలు అనుభవించి చదువు ద్వారా రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారని గుర్తు చేశారు. నేటి సమాజం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ చిన్నతనం నుండే ప్రతి ఒక పౌరుడు దేశభక్తితో, జాతీయ భావాలను కలిగి ఉండాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, బి ఆర్ ఎస్ నాయకులు మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రభాకర్, శనిగరపు సదానందం, గుడికందుల పూర్ణచందర్, మాడుగుల తిరుపతి, కండె చిరంజీవి, గొర్రె సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





కమలాపూర్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమ్ రావ్ అంబేద్కర్ చదువుకునే రోజుల్లో ఎన్నో ఆటుపొట్లు ఎదుర్కొన్నారు అని ఎన్ని అవమానాలు ఎదురైనా చదువు మాత్రం పక్కన పెట్టలేదని తెలిపారు. విద్య ద్వారా ఎం చేయగలమో అంబేద్కర్ చేసి చూపించారు అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ఆయన చూపించిన మార్గంలో నడవాలన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నామని తెలిపారు. బాబా సాహెబ్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రభుత్వ ఆసుపత్రి లో పేద ప్రజలకు ఉన్న దాంట్లో మెరుగైన వైద్యం అందించడం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య,డాక్టర్ వరుణ్,డాక్టర్ బాను చందర్,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు



**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న బైరి రవికృష్ణ గౌడ్**

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి..పేదల పక్షాన నిలబడిన మహోన్నతమైన నాయకుడు బి.ఆర్ అంబెడ్కర్**

హసన్పర్తి, ఏప్రిల్14, మేజర్ న్యూస్ (సూర్య).మనుషుల్ని మనుషులుగా చూడని ఈ దేశంలో మనుషులంతా సమానమేనని, తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి కృష్ణ గౌడ్ మాట్లాడారు. సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎన్నో అవమానాలు, కుల వివక్షతను ఎదుర్కొని దేశంలో ఎన్నో సంఘసంస్కరణలకు ఆద్యం పోసి వెలి వాడల నుంచి దేశానికే రాజ్యాంగాన్ని అందించిన గొప్ప దార్శనికుడు, బడుగు బలహీన వర్గాల బహుజన బాంధవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటితరం వారి స్ఫూర్తి, త్యాగాలను ఆదర్శంగా తీసుకుని కుల వివక్షతకు, కుల నిర్మూలనకు, అగ్రవర్ణాల అణచివేతకు, వ్యతిరేకంగా ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఎత్తైన విగ్రహాలు నెలకొల్పి జయంతిలు, వర్ధంతి లు సందర్భంలో మాత్రమే అంబేద్కర్ ను గుర్తు చేసుకునే ఒరవడిని కాకుండా వారి స్ఫూర్తిని, చరిత్రను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్ల యాదవ్, బచ్చు ఆనందం, భీమగాని యాదగిరి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెలా శోభారాణి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కాసాగోని అశోక్, జనగాం శ్రీనివాస్, వల్లల జగన్, తంగళ్ల పెల్లి రమేష్, ప్రమోద, అరుణ, మానస తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

తరిగొప్పుల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య)అంబేద్కర్ ఆశయాలు గొప్పవని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో సోమవారం రోజున అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహ దాత తెలంగాణ మాజీ సీడ్స్ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అంబేద్కర్ అని పేద ధనిక కుల లింగ బేధం లేకుండా అందరికీ సమానమైన హక్కులు కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించాడని వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు



# ఘనంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు





ఇనుగుర్తి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ (సూర్య):రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఇనుగుర్తి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో మరియు మండల కేంద్రంలోని తాహసిల్దార్, మండల ప్రజా పరిషత్, ప్రాథమిక పశు వైద్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ ఇలా వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పెద్ద బస్టాండ్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఉద్యోగ ఉపాధ్యాయ కుల సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారని,ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం రెండవ ఎస్ఐ జి.కరుణాకర్,అధికారులు,ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల,సంఘాల నాయకులు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు అధ్యాయనం చేసి స్ఫూర్తి పొందాలి

**- సామాజిక వెనుకబాటు నిర్మూలనకు కేవలం విద్యతోనే సాధ్యం**

**- గుడిపూడి నవీన్ రావు**



మరిపెడ,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య):రాజ్యాంగ నిర్మాత,వెనకబడిన వర్గాల ఆశ పెన్నిధి డా.బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ను ప్రతి పౌరుడు అధ్యాయనం చేసి స్ఫూర్తి పొందాలని జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుడిపూడి నవీన్ రావు అన్నారు.సోమవారం 134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరికం, అంటరాని తనం,సామాజిక వెనుకబాటు నిర్మూలనకు కేవలం విద్యతోనే సాధ్యం అని ఉన్నత చదువులు చదివి దేశ రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు. రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలు నేడు వెనుకబాటు కు గురైన పేదలకు వెలుగులు కలుగిస్తున్నట్లు వెల్లడించారు. నేటి తరం యువత మహనీయుల జీవిత చరిత్రను విధిగా అధ్యాయనం చేసి వివక్ష లేని సమాజం లో బాగా స్వాములు కావాలని ఆకాంక్షించారు.ఆయన వెంట యూత్ అధ్యక్షులు బాషిపంగు రంజిత్, ఉపాధ్యక్షులు రాజు,కౌన్సిలర్ ఎడెల్లి పరుశరాములు,సైదులు, వీరబాబు,వెంకన్న, ఎమ్మార్పీఎస్ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట చౌరస్తాలో మాదిగ మహా జనుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్134వ జయంతి వేడుకలు



కాజీపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట చౌరస్తాలో మాదిగ మహాజనుల వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ భారీ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం కన్వీనర్ గబ్బెట శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా, ఆయనకు గౌరవ నివాళులు అర్పిస్తున్నాం. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి, త్యాగం చిరస్మరణీయమైనవి. డాక్టర్ అంబేద్కర్ విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక సమానత్వం కోసం నిరంతరంగా పోరాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి భారతదేశ సామాజిక నిర్మాణంలో మార్గదర్శకంగా నిలిచింది. ఈ సందర్భంగా, ఆయన చెప్పిన కొన్ని ప్రేరణాత్మక మాటలను స్మరించుకుందాం అంటూ.. "ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు." "నేను, నా దేశం ఈ రెండింటిలో నా దేశమే అత్యంత ముఖ్యమైనది." "జీవించేందుకు మనిషి తినాలి.. సమాజ సంక్షేమం కోసం జీవించాలి." ఈ జయంతి సందర్భంగా, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి, సమాజంలో సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహారాష్ట్రలో అంబేద్కర్ జ్ఞాపకార్థం ఏప్రిల్ 14 ని నాలెడ్జ్ డే గా పాటిస్తారు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచంలోనే అతిపెద్ద జయంతిగా పరిగణిస్తారు ఈ కార్యక్రమంలో మాదిగ మహా జనుల వేదిక నాయకులు బొల్లె కుమార్ కుమ్మరి కోటి లింగం, మాచర్ల ప్రభాకర్, మేకల రవి, గాదెపాక రమేష్, ఇమ్మడి రాజు, కొడవటి రవి, గబ్బెట ఎల్లేష్, బరిగెల వినయ్, బస్కె రాజేందర్, బొడ్డు సదానందం, బొడ్డు దేవయ్య, సిరిపాక కుమార్, గడ్డం అశోక్, కుమ్మరి సాంబయ్య, గాదెపాక రాజు, ఈశ్వర్, రామంచ సారంగపాణి, గడ్డం నరహరి, గాలి శ్రీనివాస్, తుమ్మల శంకర్, కాలేశ్వరం శ్రీకాంత్, గబ్బెట కరుణ్ (సిద్దు), కందుకూరి విజయ్, కాలేశ్వరం వంశీనాథ్, సుధాకర్ మాచర్ల, బొల్లె శ్రీనివాస్, కుమ్మరి శ్రీనివాస్, సారయ్య, శనిగారపు అనుదీప్, శశి, జోసెఫ్ ,ఇంజా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వెలివాడల తొలిపొద్దు బాబా అంబేద్కర్



**-చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.**

హసన్పర్తి, ఏప్రిల్14, మేజర్ న్యూస్ (సూర్య).అంటరాని కులాల ఆశాజ్యోతిభారతదేశ జాతి ప్రజల వెలుగుదివ్వే, వెలివాడల తొలిపొద్దు ప్రపంచ మేధావి,నవయుగ పురుషుడు, భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కరని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కొనియాడారు.సోమవారం హసన్పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ.. మన భారత రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు ఆవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా స్వీకరించాలని చెప్పిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. అంటరానితనం, అవమానాలు,అస్పృశ్యతమూడనమ్మాకాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.కులపీడన మహమ్మారిని కుకటి వేళ్ళతో పెకిలించాలని అన్నారు. ఆర్టికల్ 03 ప్రకారం చిన్న రాష్ట్రాలు ఏర్పాటు కావచ్చని చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రం ఎర్పాటు అయిందని ప్రజలకు కూడు,గూడ విద్య, వైద్యం, సంక్షేమం, రక్షణ, చట్టాలకై బడ్జెట్లో నిధుల సాధనకై, జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ రంగాలలో ,సంక్షేమ ఫలాలు అర్హులైన పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాలు కల్పించే ఫలాలు అందేవిధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంఎస్సీ కార్పొరేషన్ అందిస్తున్న రాజీవ్ యువ వికాస్ ధరఖాస్తుదారులందరికి బ్యాంక్ లింకేజి లేకుండా రుణాలు అందించాలన్నారు. గడువు తేదిని ఈనెల ఆఖరి వరకు కొనసాగించలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ హసన్పర్తి డైరెక్టర్ చుంచు విజేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం, మాజీ ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,న్యాయవాది బచ్చలికూరి సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నందిపాక బాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు సందెల రవీందర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సూరం వాసుదేవ రెడ్డి, పొలెపల్లి రాజు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్, డిబిఎఫ్ 65 వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్,ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కస్తూరి రవి, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అశోక్, నాయకులు కలకోటి సుధాకర్, శ్రీపతి సారయ్య, పోలేపల్లి రవి, చుంచు సరేష్, ప్రశాంత్,డిజేఎప్ అధ్యక్షులు సందేల రాజు, సుందర్, చుంచు సత్యం, అనిల్, రాకేష్, సంతోష్, నరేష్,రవి,కరుణాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ సూర్య : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గౌరవించాలని కోరారు. ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలు పునికి పుచ్చుకొని ఆయన రచించిన రాజ్యాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. చిన్నతనం నుండి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని ఉన్నత విద్యనభ్యసించి దేశానికి మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి, మాజీ జడ్పీటీసీ చల్ల చెక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టీరెడ్డి రాజి రెడ్డి, చిందం రవి, బాసని మార్కండేయ, దుబాసి కృష్ణ మూర్తి,రేణికుంట్ల సదయ్యా, రాజేందర్, కట్టయ్య, రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని రధయాత్ర ఘనంగా నివాళులు అర్పించిన కాజీపేట తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం



కాజీపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లోని డీజిల్ కాలనీ చౌరస్తాలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మర్యాల కృష్ణ , సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ చిత్రపటాన్ని రథయాత్ర ర్యాలీ నీ ప్రారంభించి డీజే మూతలతో మారుమూగే అంబేద్కర్ పాటలతో పాదయాత్రలో భాగంగా డీజిల్ కాలనీ చౌరస్తా నుండి బాపూజీ నగర్ చౌరస్తా మీదుగా జూబ్లీ మార్కెట్ మీదుగా కాజీపేట చౌరస్తా లో భారంగా ఏర్పడి అంబేద్కర్ స్లోగన్లతో వెనుతిరిగి బాపూజీ నగర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ చిత్రపటానీ కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం బాపూజీ నగర్ చౌరస్తా అంబేద్కర్ నినాదాలతో మారుమ్రోగాయి. అనంతరం ఈ కార్యక్రమం లో కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహా నాయకుడు ఉన్నవాడికి లేనివాడికి ఓటు హక్కు దేశాన్ని పరిపాలించే హక్కు ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సభులు కోశాధికారి పప్పుల గోవర్ధన్, మరియు కొండ్ర నర్సింగరావు, సిహెచ్ కొమ్మాలు, టిసి కుమార్ స్వామి, తండమల్ల వేణు, మైసరపు సిరిల్ లారెన్స్, ఓ భద్రయ్య, మైలారం శంకర్, కె మహేందర్, పడిదల శేఖర్, బొట్టు రాజు, సింగారపు రాజు, మద్దెల కార్తీక్, బి శ్రీకాంత్, జె యాదన్న, బి ఉప్పల్‌రావు, జి కుమార్, నాగరాజు, రాజ్‌కుమార్, రామ్ వెంకట్ రావు, బొబ్బిలి రాజేందర్, బండారు నర్సింగరావు, బత్తుల సమ్మయ్య, పి రాజేష్, ఎం ప్రవీణ్, ఎం శ్రీకాంత్, అంకేశ్వరపు సురేందర్, గడ్డం బాబు, జె నరేందర్, కె రమేష్, అశోక్, తమ్ముడి మధు, రాజేందర్, ముప్పిడి నారాయణ, ఎ కుమార్ స్వామి, ఆర్ జి వెంద్రబాబు, గడ్డంబాబు, గొర్రె రాజన్న,, పర్లపల్లి రాజేష్, తదుపరి అంబేద్కర్ వాదులు మాల మహానాడు నేత వెంకట్, జిలకర శ్రీనివాస్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గండ్ర దంపతుల 40 వ వివాహ వేడుకలు



శాయంపేట, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ సూర్య : మండలకేంద్రం లో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి మాజీ జెడ్పిటిసి గండ్ర జ్యోతి ల 40వ వివాహ వేడుకలు సోమవారం బీఆరెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మెతుకు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గండ్ర దంపతులు ఇలాంటి వివాహ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ వేడుకలలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు గడిపే విజయ్ కుమార్,దైనంపల్లి సుమన్, మారేపల్లి నందం, గాజే రాజేందర్, దైనంపల్లి కరణ్ బాబు, కొమ్ముల సంతోష్, నానీ, రేణుకుంట్ల కుమార్, కుతాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు



నర్సంపేట ,ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ (సూర్య):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవించింది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని, అంబేద్కర్ గొప్పతనం ముందు తరాలకు తెలియాలని వారి జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం పంచ తీర్థాలుగా ఏర్పాటు చేశారని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయాలను సహకారం చేయడం కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని భారతదేశంలో అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టడం జరిగిందని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాలతో భారతదేశ ముందుకు వెళ్లాలని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. అంబేద్కర్ ఒక బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలకు చెందినవారని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ ఆలోచన విధానంతో, మరియు వారి ఆశయాలను సహకారం చేయడం కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ పనిచేస్తుందని తెలియజేశారు. ఈరోజు కూడా అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపల్లి నరసింహారాములు , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , రూరల్ మండల అధ్యక్షులు, బిజెపి పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ గా అంబేద్కర్ జయంతి వేడుకలు





**- కమలాపూర్ లోని చావడి వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ**

**- జై భీమ్ నినాదాలతో మారుమోగిన కమలాపూర్**

**- అన్నదానం ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సంఘం**

కమలాపూర్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య :-

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కమలాపూర్ లోని చావడి వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భీమ్ నినాదాలతో కమలాపూర్ అంతా దద్దరిల్లింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంటరానితనంతో మగ్గుతున్న వారి జీవితాల్లో వెలుగుల నింపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశ ప్రజల కోసం తమ పిల్లల ప్రాణాలను సైతం వదులుకున్న గొప్ప త్యాగమూర్తులు అంబేద్కర్ దంపతులని అన్నారు. ఆ మహనీయుడి కృషి వల్లే వెనుకబడిన వారి జీవితాలకు విద్య దగ్గర అయిందని దాంతో ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహోన్నతుడు భీమ్ రావ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని చిన్నతనం నుండి అనేక అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శనం చేశారని అన్నారు. భారత రాజ్యాంగం లేకపోతే మనం ఈరోజు ఇలా ఉండే వాళ్ళం కాదన్నారు. ఈ దేశం నుండి కుల వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని ఎన్నో పోరాటాలు చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను పునికి పుచ్చుకొని రానున్న రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ హరికృష్ణ,మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు పుల్ల కొమరయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ ఐలయ్య గౌడ్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, మాజీ ఎంపిటిసి మౌటం కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు బాలసాని రమేష్, పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య,పుల్ల శంకర్, కొయ్యడ అశోక్, కొయ్యడ మోహన్, ఒస్కుల శ్రీనివాస్, మాట్ల రాజు,పుల్ల శోభన్, మాట్ల శ్రీధర్, పుల్ల శ్రీకాంత్, పుల్ల కుమారస్వామి, గిన్నారపు ఆజాద్, మాట్ల మహేశ్వర్, మాట్ల వంశీ, శనిగరపు దినేష్, మాట్ల రాజేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం**

**కాంగ్రెస్ నాయకులు దంతాలపల్లి ఉపేందర్**

**వడ్డేకొత్తపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి**



పెద్దవంగర, ఏప్రిల్ 14, (సూర్య న్యూస్)అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దంతాలపల్లి ఉపేందర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ఎంతో దూర దృష్టితో రాయడం వల్లనే దేశంలో ప్రజలందరికీ హక్కులు కల్పించబడ్డాయని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పై అపారమైన గౌరవంతో ప్రజాస్వామ్య యుతంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఆయన యొక్క ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లు వెంకన్న, బండారి వెంకన్న, దంతాలపల్లి రవి,కుమ్మరి రామ్మూర్తి , ఎర్ర గొర్ల రమేష్, మాల మోహన్ రావు ,పాక అనిల్ కుమార్, శివరాత్రి సుగుణమ్మ, కేశబోయిన మాధవి, తంగళ్ళపల్లి కిరణ్ చారి,దంతాలపల్లి యాకన్న, ఎస్పీ పరశురామ్, శివరాత్రి సంపత్, బిఆర్ఎస్ నాయకులు ముద్రిగాడుదుల శ్రీనివాస్, బొల్లు ఊషయ్య, మల్లయ్య, సతీష్, మురళి, గణేష్ హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి



శాయంపేట, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి మండలాధ్యక్షుడు నరహశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని,నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలకు తట్టుకొని ఉన్నత విద్యను అభ్యసించి దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికై ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ దేశంలో అసమానతలు తొలగిపోవాలని సామాజికంగా అందరూ సమానంగా జీవించాలని ఆయన ఎంతో కష్టపడి ఎన్నో నిద్రలేని రాత్రులు గడుపుతూ ఈ భారత గణతంత్ర దేశానికి మూల ఆధారమైన రాజ్యాంగాన్ని ఆయన రూపొందించారని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే ఈ దేశం ముందుకు వెళుతుందని,ఈ దేశ యువత ఆయనను ఒక స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఈ దేశాత్యున్నతమైన పురస్కారం భారత్ రత్న ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి,జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,భూత్ అధ్యక్షులు పున్నం సాంబయ్య,కొంగరి సుధాకర్,కడారి చంద్రమౌళి, బత్తుల రాజేష్,కన్నెబోయిన రమేష్,ముల్కనూరు వెంకటేష్,మంద మధు, పైడి మల్ల సుధాకర్,వంగల భాస్కర్ రెడ్డి,మూడేళ్ల పైడి సీనియర్ నాయకులు,మేకల సుమన్,భూతం తిరుపతి బత్తుల రవి,కోమటి రాజశేఖర్, మోరే రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



హసన్పర్తి,ఏప్రిల్14, మేజర్ న్యూస్ (సూర్య). రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ మహనీయునికి సోమవారం నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ గారు చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ గారి రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వింజమూరి వెంకటేశ్వర్లు, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, బస్కూరి శ్రీనివాస్, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి. వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి, గొర్రె కిరణ్ కుమార్. పెద్దమ్మ నరసింహ రాములు , మేకల ఆనంద్, పోతరాజు ప్రభాకర్, తాళ్ల మధు, బిగుల్లా సురేష్, గొర్రె రమేష్కీ, లం రమేష్, సాంబయ్య, పెద్దమ్మ సురేష్, ఎనుముల రవీందర్ శశికాంత్, వేల్పులసంపత్, పల్లపు అనుష, గరిగే రాజు, వల్లాల గంగాధర్, మట్టెడ సాంబయ్య, గరిగే అనిల్, బంటి తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి శుభాకాంక్షలు



కాజీపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కరిస్ట్, దళితుల హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి, మాల మహానాడు కమిటీ సభ్యులు బొడ్డు గిరిబాబు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కాజీపేట లోని విద్యానగర్, అంబేద్కర్ నగర్ అంబేద్కర్ విగ్రహాలకు, కాజీపేట చౌరస్తా, బాపూజీ నగర్ చౌరస్తా లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి దళిత, బహుజనలకు అంబేద్కర్ 134వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని దేశవ్యాప్తంగా నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. ఈ ఏడాది (2025) 135వ జయంతి సంద్భంగా ఆ మహానుభావుడి సేవలను మరోసారి స్మరించుకునేందుకు, ఘన నివాళులు అర్పించేందుకే యావత్ భారతదేశం సిద్ధమయింది. బీఆర్ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ పితామహుడు అని కూడా అంటారు. అంబేద్కర్ 1891, ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో ఒక దళిత మహర్ కుటుంబంలో జన్మించారు. స్వాతంత్ర్యం తరువాత దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్లడంలో బీఆర్ అంబేద్కర్ కీలకపాత్ర పోషించారనేది జగమెరిగిన సత్యం. స్వాతంత్ర్యం తర్వాత తొలి న్యాయ శాఖ మంత్రిగా 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. 1947 ఆగస్టు 29వ తేదీన రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షునిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నియమితులయ్యారు. కొత్త రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత ఈ కమిటీదే. అలాగే.. బీఆర్ అంబేద్కర్ మన దేశంలో కార్మిక చట్టాలకు సంబంధించి అనేక మార్పులు చేశారు. 1942లో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 7వ సెషన్‌లో పనివేళలను 12 గంటల నుంచి 8 గంటలకు తీసుకొచ్చారు. బాబా సాహెబ్ విదేశాల్లో ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పట్టా పొందిన మొదటి భారతీయుడు. అలాగే దక్షిణాసియాలో ఎకనామిక్స్‌లో తొలి డబుల్ డాక్టరేట్ హెూల్డర్ కూడా ఈయనే. అతని తరంలో అత్యంత విద్యావంతులైన భారతీయులలో ఒకనిగా పేరొందారు. పార్లమెంటులో హిందూ కోడ్ బిల్లు కోసం బీఆర్ అంబేద్కర్ పోరాటం సాగించారు. వివాహం, వారసత్వ విషయాలలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం ఈ బిల్లు లక్ష్యం. బిల్లు ఆమోదం పొందకపోవడంతో న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. కొలంబియా యూనివర్శిటీలో ఉన్న మూడేళ్లలో, అంబేద్కర్ ఆర్థికశాస్త్రంలో 29, చరిత్రలో 11, సోషియాలజీలో 6, ఫిలాసఫీలో 5, హ్యూమానిటీస్‌లో 4, పాలిటిక్స్‌లో 3, ఎలిమెంటరీ ఫ్రెంచ్, జర్మన్‌లలో ఒక్కొక్కటి చొప్పున కోర్సులు అభ్యసించారు. 1995లో అంబేద్కర్ రాసిన 'థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్' పుస్తకంలో ఆయన మధ్యప్రదేశ్, బీహార్‌లను విభజించాలని సూచించారు. అన్ని మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారు. అలాగే.. 1927లో అంటరాని వారికి సమాన హక్కులను స్థాపించడం కోసం మహారాష్ట్రలోని మహద్‌లో ఒక పాదయాత్రకు నాయకత్వం వహించారు. దళితులు "ప్రజా చావ్‌దార్ సరస్సు" నీటిని తాకడానికి లేదా రుచి చూడటానికి అనుమతించబడలేదు. కుల వ్యతిరేక, పూజారి వ్యతిరేక మరియు ఆలయ ప్రవేశ ఉద్యమాలు వంటి సామాజిక ఉద్యమాలను ప్రారంభించినందుకు కూడా ఆయన జ్ఞాపకం చేసుకున్నారు. 1930లో మహారాష్ట్రలోని నాసిక్‌లోని కాలారాం ఆలయంలో ఆలయ ప్రవేశ ఉద్యమానికి నాయకత్వం వహించారు అని అన్నారు.

## ప్రపంచ జ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



ఆత్మకూరు సిఐ ఆర్ సంతోష్



ఆత్మకూరు , ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూర్ మండలంలోని నీరు కుళ్ళ గ్రామ శివారులో ఉన్న కందిబండ గ్రామంలో పూలే అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ జ్ఞాని అని ప్రపంచంలో అత్యధిక పట్టాలు పొందిన మహా మేధావని తన జీవితంలో ఎన్నో కష్ట నష్టాలను ఓర్చి తన కుటుంబ సభ్యులను కోల్పోయి తన జాతి తనకు ముఖ్యమని ఎస్సీ ఎస్టీ బీసీల కులాలు అభివృద్ధి చెందాలని కలలు కన్న మహా వ్యక్తి అని అన్నారు తను చదువుకోవాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను తరగతి గదిలోకి రానీయకుంటే గేటు వద్దే కూర్చొని విద్య బోధనలు నేర్చుకొని ప్రపంచానికే విజ్ఞాన ఇచ్చిన మహా వ్యక్తిని అన్నారు నాటి కుల వ్యవస్థలో అంటరానివాడిగా ఊరికి దూరంగా ఉండి వీధి దీపాల కింద చదువుకొని భారత రాజ్యాంగం రచించాడు అని పేర్కొన్నారు యువకులందరూ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని అమలు చేసి తన బాటలో నడిచి సమ సమాజానికి దేశ సేవ కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ఆర్షం సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి అర్షం వినయ్ కుమార్ సలహాదారుడు ఆర్షం మధు మాజీ సర్పంచ్ బలరాం ఎంపిటిసి వరుణ్ గాంధీ సీనియర్ జర్నలిస్టులు రాజ్ కుమార్ సదానందం అనిల్ తోపాటు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు యువకులు మేధావులు గ్రామస్తులందరు పాల్గొని అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



మరిపెడ,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రభుత్వ వైద్యాధికారి రవి ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను,ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని వారు చేసిన త్యాగాలను భావితరాలకు తెలియజేసే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు, కులాంతరాలపై,దోపిడి పై హక్కులపై,అస్పృశ్యత పై, స్త్రీల సమాన హక్కులపై స్త్రీలకు ఓటు హక్కు కొరకై నిరంతరం పోరాటం చేసిన అంబేద్కర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకిత భావంతో మనమందరం కృషి చేద్దామని అంబేద్కర్ కలలు కన్నా సమాజాన్ని సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ విజయలక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్స్ చైతన్య పావని,మమత,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య,హెల్త్ సూపర్వైసోర్స్ నాయిని శ్రీనివాస్,గంధసిరి కృష్ణ, 108,102 సిబ్బంది వెంకట రమణ,సుమన్ తదితరులు పాల్గొన్నారు

# సంస్కరణలకు ఆద్యుడు డా.బిఆర్ అంబేద్కర్



ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భీమదేవరపల్లి, ఏప్రిల్ 14(మేజర్ న్యూస్ సూర్య):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆధ్యుడని భీమదేవరపల్లి మండలం మహనీయుల జయంతోత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు కొనియాడారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు మాట్లాడుతూ.. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో, నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అంబేద్కర్ నగర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి





కాజీపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట లోని 63వ డివిజన్ లో గల అంబేద్కర్ నగర్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెంట్ కార్పోరేటర్ సందెల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలకు తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ చెంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజమాలను అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ సమానత్వానికి శిల్పి రాజ్యాంగానికి నేత బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ఉద్యమాలు ఇప్పటికీ మార్గదర్శకమైననని జాతికి న్యాయం నేర్పిన మహానేతకు మా ఘన నమస్సులు అని, పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహా మేధావి బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం అస్పృశ్యత నిర్మూలనకు అనగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన దిశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. భారతదేశ అవనత్వాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, గుర్రపు కోటేశ్వరరావు, బోయిన కుమార్ యాదవ్, రాజారపు స్వామి, నీరటి సాయి రాజు, గంగుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మద్దెల శోభ, అనిత రెడ్డి, అర్చన, చందన, ప్రియ, మహమ్మద్, మహేందర్ రెడ్డి, రావుల విద్యాసాగర్, వస్కుల శ్రీను, ఇమ్మడి బాబు (రాజు), కాసర్ల నాగేష్, సత్యవారం మధుకర్, అశోక్, గంగుల రాజిరెడ్డి, చిన్న, వంశీ, అశోక్, రాడపాక కిషన్, మాతంగి నరసింహ, క్యాబ్ రాజు, యాసిన్, చిన్న, బొడ్డు దేవయ్య, జార్జ్, నవీన్, సంతోష్, దువ్వ విజయ్, అంబేద్కర్ నగర్ వాసులు బుక్క స్వామి, కాదాసి రామస్వామి, నల్ల వెంకటస్వామి, గొల్ల కుమార్, కరుణాకర్, కుంబాల శ్రీను, శ్రావణ్, మాతంగి కిరణ్, బంటి సిద్దు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



శాయంపేట,ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని చౌరస్తాలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులపై తన చిత్త శుద్ధిని నిరూపించుకొని దళితులకు మేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బలిజ నర్సింహా రాములు,కూతాటి రమేష్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు బేరుగు తరుణ్ గోపి, నమితబాజీ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాలి

### -ఎస్సై రమేష్ బాబు

### ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 వ జయంతి వేడుకలు.



నెల్లికుదురుఏప్రిల్ 14 మేజర్ న్యూస్(సూర్య) భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ఒసేయ్ రమేష్ బాబు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లోనిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా పురస్కరించిఆయనవిగ్రహానికిఎస్సై రమేష్ బాబు చేతుల మీదుగా పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరంకుల సంఘాల నాయకులతోకలిసి ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూభారతదేశపవిత్ర గ్రంథంగా భావించే రాజ్యాంగాన్నిరచించిన గొప్ప మహనీయుడు, అణగారిన వర్గాలకుఅధికారం వచ్చినప్పుడేప్రతి ఒక్కరికిన్యాయంజరుగుతుందని చెప్పిన గొప్పవ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. పేదధనిక కులం మతంఅంటూ తేడా లేకుండా కుల వ్యవస్థధ్వంసం అయినప్పుడే భారతదేశంఆర్థికంగా ఎదుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, వ్యాసం రమేష్, మాజీ వైస్ ఎంపీపీ జెల్లవెంకటేష్, వరిపెల్లి ఉప్పలయ్య, ఆకు తోట సంతోష్,వరిపెల్లి పూర్ణచందర్,దాసరి ప్రకాష్,పెరుమాండ్ల గుట్టయ్య,ఆలకుంట్ల సాయిలు, మాలమహానాడుమండల అధ్యక్షులుకారం ప్రశాంత్, తూళ్ళ వివేక్, మదన్ లాల్,ఎండి రెహమాన్, వీరగానిమల్లేశం,మందఅశోక్,కొప్పుశీను,దుస్సయాకయ్య, తోట సురేష్, కుమ్మరికుంట్ల మౌనేందర్,తూళ్ళ వెంకన్న,బొడ్డు రమేష్,యాదవ రాజుతదితరులు పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ని బలోపేతం చేయాలి




హసన్పర్తి, ఏప్రిల్14, మేజర్ న్యూస్ (సూర్య).సమాజ సేవలో భారత వికాస పరిషత్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను బలోపేతం చేయవలసినందున సహకారించాలని భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు గౌరవ అధ్యక్షులు డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం హనుమకొండలోని డాఫిడల్ హైస్కూల్లో బి.వి.పి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది బి.వి.పి నిర్వహించిన కార్యక్రమాలు ఘననీయంగా ఉన్నాయన్నారు.అనంతరం కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ.. 2024- 25 సంవత్సరంలో సుమారు 100 మంది పేద రైతులకు 10 పవర్ స్ప్రేయర్లను గీసుకొండ, దామెర, కమలాపూర్ మండలాల్లో ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. హన్మకొండ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్ చదివి ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సీట్ సాధించి నా వెంకటేష్ అనే విద్యార్థికి లాప్టాప్ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న 200 ల మంది విద్యార్థినీ విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు జరిపి ఐరన్ క్యాల్షియం విటమిన్ మాత్రలను పంపిణీ చేసినట్లు సత్యనారాయణ అన్నారు. అంతేగాక వికలాంగులకు కృత్రిమ అవయవాలను అందించడం విద్యార్థి లకు దేశభక్తి ,క్విజ్, పోటీలను నిర్వహించినట్లు తెలియజేశారు.అనంతరం బి.వి.పి సలహాదారులు డాక్టర్ సమిరెడ్డి, బి ఎస్ రెడ్డి మాట్లాడుతూ.. బి వీపీ కార్యక్రమాలను మరింత విస్తృత పరిచాలన్నారు. ఈ కార్యక్రమంలో సహృదయ గిరిజా మనోహర్, బి.వి.పి కోశాధికారి వెంకట్ రెడ్డి, చంచల్ అగర్వాల్, జైపాల్ రెడ్డి, రామారావు, వివేకానంద్, సౌమిత్ర, లక్ష్మణాచార్య, ఇందు గారు పాల్గొన్నారు.

## సాయి కృష్ణ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



పెద్దవంగర ఏప్రిల్ 14 (సూర్య న్యూస్)మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో సాయి కృష్ణ మహిళ సమైక్య సంఘం ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సీసీ సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, సన్న వరి ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకొని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు. ధాన్యాన్ని తాలు లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే రైతులు సెంటర్ల వద్దకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్, సీఏ కామరతి,నాయకులు బొల్లు వెంకన్న శ్రీనివాస్ మల్లికార్జున్, ఉపేందర్, వెంకన్న, రవి, రమేష్, రామ్మూర్తి, ,అనిల్, మోహన్ రావు, సుగుణమ్మ, మాధవి,సీతారాం, రాజు, శ్రీనివాస్, ఊషయ్య, కిరణ్ చారి, బీరన్న, లింగయ్య, మహిళా సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలంలో ఘనంగా అంబేద్కర్ 134 జయంతి వేడుకలు









పాలకుర్తి ఏప్రిల్ 14మేజర్ న్యూస్ (సూర్య)భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాలకుర్తి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవితం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు రాజ్యాంగాన్ని పొందుపరిచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అన్నారు వారు పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నరు ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్,కొడకండ్ల మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ దేవస్థానం చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్, బీసీ సెల్ అధ్యక్షులు బైకా ని ఐలేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సలీం, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్ గౌడ్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు బండి పెల్లి మనమ్మ,మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, కారు పోతుల శ్రీనివాస్, జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్, గోనె మహేందర్ రెడ్డి, మొలుగురి యాకయ్య గౌడ్, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, కామారం సునీల్ భూక్య రాజన్న, ఎడవెల్లి సోంమల్లయ్య, కమ్మగాని మహేష్,జివై సోమయ్య ,నారగోని ఎల్లయ్య, అనుముల అంజి రావు, సలేంద్ర సంపత్, శ్రీనివాస్, ఎండి యాకుబ్, బుర్గ కుమార్,ఆకుల నాగరాజు,పసులాది ప్రశాంత్,గడ్డం బాబు,సోమ శ్రీకాంత్, గూగులోతు కిషన్ నాయక్, బానోతు రమేష్ నాయక్,కూనురు క్రిష్ణమూర్తి,మంగ శోభన్ బాబు గణపురం భాస్కర్, మామిండ్ల యాకయ్య, పసులాది ఐలయ్య, జీడి నరేందర్, మార పెల్లి పరుశు రాములు,తదితరులు పాల్గొన్నారు.



**పాలకుర్తి పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**

పాలకుర్తి పట్టణ కేంద్రంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన భారత రాష్ట్ర సమితి నాయకులుబి

కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ తాజా మాజీ పాలకుర్తి జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది.సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదిబి

చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యం అని చెప్పింది డాక్టర్ బీ.ఆర్ అంబేద్కరే అని,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి బాటలోనే పయనించి దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర కాంక్షను సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాకారం చేసుకున్నామని అన్నారు.నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. అన్నారు.ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు,పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుగ్గిళ్ళ యాకయ్య,పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి మండల నాయకులు పుస్కూరి కలింగారావు,మాటూరి యాకయ్య, బానోత్ మహేందర్ నాయక్, జరుపుల బాలు నాయక్, ఎడవెల్లి కృష్ణ, గణపురం సురేష్, దొంతమల్ల గణేష్,తాడెం రవి, కారుపోతుల వెంకటయ్య, ఎండి యాకుబ్, ఎండి రాజ్ మహమ్మద్, గాదెపాక శ్రీనివాస్, గడ్డం కిరణ్,ముత్తోజ్ రామ్,కందుకూరి రాజేంద్ర చారీ, లాకావత్ నాగరాజు,లాకావత్ సురేష్ నాయక్, కొల నారాయణ,కమ్మగాని మధు, ఉప్పల సాయి,తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా:బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాలకుర్తి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలదండ వేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి జీవిత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది.అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలి, మరియు భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు అంబేద్కర్ గారికి భారత అత్యున్నత పుష్కారం భారతరత్న అవార్డు ఇచ్చి గొప్పగా కీర్తించారని, అలాగే అంబేద్కర్ గారి విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్టించారని, మరియు దేశవ్యాప్తంగా అంబేద్కర్ గారి జ్ఞాపకార్థం కొరకు ఆయన సూచించిన పెరిగినప్పటినుంచి చదువుకొని రాజ్యాంగాన్ని రచించేవరకు ఐదు ప్రదేశాలలో ఐదు స్మృతి వనాలు నిర్మించి



జాతికి అంకితం చేశారని, ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ గారికి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చిన వ్యక్తిగా మరియు భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ గారిని గొప్పగా కీర్తించటం జరిగిందని గుర్తించటం జరిగిందని కొని ఆడారు భావితరాలకు కూడా అంబేద్కర్ గారి గొప్పతనం తెలియజేసే విధంగా భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, కడుదుల నిరంజన్ రెడ్డి, దుంపల సంపత్,ప్రోగ్రాం కన్వీనర్ వేల్పుల దేవరాజు, సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,తండ వినయ్ ,వేమునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మండల సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

భారతదేశ రాజ్యాంగాన్ని సార్వభౌమత్వాన్ని, మతసామరస్యాన్ని కాపాడుకోవడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాల కొనసాగింపు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న అన్నారు.సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకొని వారి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు దేశ సామాజిక చరిత్రలో విప్లావత్మక మార్పులకు నాంది పలికిన మహా నాయకుడు అని గుర్తు చేశారు. సమానత్వానికి ప్రతికగా అంబేద్కర్ను పరిగణించాలన్నారు. ఆయన్ని తక్కువ చేసి చూసిన సమాజానికే సమానత్వాన్ని బోధించిన విలక్షణ వ్యక్తి అని కొనియాడారు.వర్గ స్వభావంతో ఒకరిపై ఒకరు ఆధిపత్యం చెలాయించడం,శ్రమను. సంపదను అన్యాయంగా దోపిడీ చేస్తున్న వారికి వ్యతిరేకంగా, ప్రజల హక్కులను కాలరాసే విధానాలపై ఆయన జీవితాంతం పోరాటం చేశారని. అందరికీ విద్య, ఐక్య పోరాటం అనే సందేశం లక్షలాదిమందికి చైతన్యాన్ని ఇచ్చిందని చెప్పారు. కుల వ్యవస్థకు అతీతంగా అన్ని వర్గాల వారికి అవకాశాలు గౌరవం ఉండాలని చట్టం సమానమనే వారి ఆలోచన స్ఫూర్తిదాయకమని వివరించారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని. ప్రజల్ని అనైక్యతకు గురి చేస్తుందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాసంపల్లి నాగయ్య, గుండె వేణు, సోమన్న చారి, శ్రీకాంత్, రాఘవేంద్ర, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

**పాలకుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను పాలకుర్తి ప్రెస్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొత్తకొండ వాసు, గౌరవ అధ్యక్షులు మాసంపల్లి నాగయ్య, తోడేటి ఆంజనేయులు, ఎడవెల్లి యాకన్న,గిరగాని సుధాకర్,వన్నాల ధనుంజయ,బండిపల్లి మధు,గాదేపాక కిరణ్, గజ్జి సంతోష్ కుమార్ మరియు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు.



హసన్పర్తి, ఏప్రిల్14, మేజర్ న్యూస్ (సూర్య).భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కిట్స్ కాలేజీ గేట్ దగ్గర ప్రెసిడెంట్ నాగమళ్ళ సుధీర్, సభ్యులు అంబేద్కర్ ఫోటో కీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్బంగా ప్రెసిడెంట్ నాగమళ్ళ సుధీర్ మాట్లాడుతూ..డాక్టర్ అంబేద్కర్ గారు మన దేశానికి రాజ్జంగాన్ని వ్రాసి మరియు ఎన్నో ఉన్నత చదువులు చదివి మన దేశానికి ఎన్నో సేవలు అందించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వాకర్స్ జాయింట్ సెక్రటరి బొక్క కుమార్, మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గారామ్, కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, గంగినేని రవికుమార్, చెన్నూరి సత్యనారాయణ, బింగి భువనేశ్, వల్లాల నందం, మురల శంకర్, రావు ఏరుకొండ రమేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,



పెద్దవంగర, ఏప్రిల్ 14, (సూర్య న్యూస్)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య ఆమాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజల జీవితాల వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనం ప్రజాస్వామ్య యుతంగా జీవించగలుగుతున్నామని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యుడు చిలుక సంజీవ, రాంపాక నారాయణ, గద్దల వెంకన్న, చిలుక బిక్షపతి, సిద్దు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, శ్రీరాం సుధీర్, కనుకుంట్ల వెంకన్న, నిమ్మల విజయ శ్రీనివాస్, బొమ్మిడి కృష్ణారెడ్డి, మంచినీళ్లు నవీన్, దంతాలపల్లి జనార్ధన్, పాల శ్రీను, భాస్కర్, సమ్మయ్య, బీమా, రఘు, అనుదీప్, మైలపాక అనిల్, నవీన్ తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి

ఆత్మకూర్ , ఏప్రిల్ 14 , మేజర్ న్యూస్( సూర్య) : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సెర్ఫ్ మరియు పౌరసరఫరాల శాఖ సరస్వతి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దళారులను ఆశ్రయించి మోసపోకూడదన్నారు గ్రామంలోని కేంద్రాల్లో దాన్ని విక్రయించాలన్నారు ప్రభుత్వం రభీ సీజన్లో ని ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం సన్న రకానికి అదనంగా 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. 17% మ్యాచ్ వచ్చే విధంగా రైతులు ఆరబెట్టుకోవాలని ఆయన సూచించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు రైతులకు సంచుల కొరత లేకుండా చూడాలన్నారు కార్యక్రమంలో ఆత్మ కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్



ఆత్మకూర్ మాజీ పి ఏ సీ ఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షలు మాదాసి శ్రీధర్ మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్ ఖాజా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





ఆత్మకూరు , ఏప్రిల్ 14, మేజర్ న్యూస్( సూర్య): హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం హౌజుబుజుర్గ్ గ్రామంలో బాబాసాహెబ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా విశ్వరత్న సమాజ నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.విశ్వరత్న సమాజ నిర్మాణం వ్యవస్థాపక అధ్యక్షుడు పెండేల బిక్షపతి మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ యొక్క సేవలను గుర్తు చేస్తూ సమాజంలోని అసమానతలను తొలగించేందుకుసామాజిక, రాజకీయ,ఆర్థిక సమానత్వం కోసం ప్రపంచంలో అతిపెద్ద లిఖితపూర్వ ప్రజాస్వామ్య దేశంగా రాజ్యాంగాన్నిపేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి..మరువలేనిదని,ఆయన కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని అన్నారు. భూమి ఉన్నంతకాలం భారత ప్రజలకు ఆయన గుర్తుండిపోతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినికర్ సర్పంచ్ రబియా బీ హుస్సేన్ ఉపసర్పంచ్ లావణ్య బాలకృష్ణ చేయూత పుదుసం అధ్యక్షుడు నీల రవీందర్ మండల రాజకుమార్ బీజేపీ నాయకుడు బొల్లపల్లి రాజు పెండేల కరుణాకర్ ఆర్టిఐ అధ్యక్షుడు నేరెళ్ల అనిల్ యూత్ అధ్యక్షుడు షరీఫ్ మంగలపల్లి నవీన్ దూప్పటి శంకర్ మామిడి మహేష్ రవి మహేందర్ సత్యం సమయం అక్బర్ సలీం అంబేద్కర్ వాదులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రైతుకు చుట్టం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం



### రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి

కాజీపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన లో నూతన అధ్యయనాన్ని ప్రారంభించి భూభారతి- రైతుకు చుట్టం అనే కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ లోని శిల్పకళా వేదిక నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి నేరుగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో చర్చ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాజీపేట మండలం వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని మడికొండ గ్రామంలో గల రైతువేదిక కేంద్రంలో తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రైతులతో కలిసి రైతు నేస్తం ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన భూభారతి రైతుకు చుట్టం అనే కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రారంభించిన సందర్భంగా రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రైతాంగం సమస్యలను కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ శాస్త్రవేత్తలతో మాట్లాడారు ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ తరణి స్థానంలో రైతు సోదరులకు చాలా సౌకర్యవంతంగా భూభారతి హెూటల్ తీసుకు వస్తున్నట్లు వివరించారు భూభారతి ద్వారా వెంటనే రిజిస్ట్రేషన్లు మేటిషన్లు జరుగుతాయని రైతులకు జంగా రాఘవరెడ్డి వివరించారు భూభారతితో గ్రామాల్లో రెవెన్యూ సేవలు మళ్లీ ప్రారంభమవుతాయని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా రైతులు వ్యవసాయం లాభసాటిగా ఉండాలంటే ఎవరికి బదులుగా ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తే మంచి లాభాలు గడించవచ్చని అందుకు తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ రైతులతో పనిచేస్తుందని వారు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మరిపెడ,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య): లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న గోరుమాటి బిడ్డలు ఎంతో రుణపడి ఉండాలన్నారు నేటి సమాజంలో ఎస్టీ నియోజకవర్గాల పేరుతో ఎమ్మెల్యేలు ఎంపీలుగా తెలంగాణలో పదవులు అనుభవించిన వారు అంబేద్కర్ను విస్మరించి వారికి వ్యతిరేకంగా పనిచేస్తూ ఆదిపత్య వర్గాల పార్టీలలో ఉంటూ వారికి చంచల్గా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక పూజారి సంఘ సీతారాం నాయకులు, ప్రభాకర్,నెహ్రు నాయక్, లంబాడీల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**- కిసాన్ పరివార్ సీఈవో డా. వివేక్**

**- ప్రమాదంలో గాయపడిన లచ్చన్నకు పరామర్శ, ఆర్థిక చేయూత**





మరిపెడ,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పని చేస్తూ సమాజానికి సేవలో అంకితమైన జర్నలిస్టులను ప్రభుత్వాలు ఆదుకోవాలని కిసాన్ పరివార్ సీఈవో డా. వివేక్ అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు జిన్నా లచ్చయ్యను సోమవారం ఆయన అబ్బాయిపాలెంలో పరామర్శించారు.ఘటన జరిగిన తీరును తెలుసుకుని ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు.సుమారు 40 రోజుల పాటు ఇంటివద్దే ఉండాలని వైద్యులు సూచించారని తెలుసుకుని తక్షణ సాయంగా రూ.10వేలు ఆర్థిక చేయూత అందించారు.అదే విధంగా ఇటీవల అనారోగ్య కారణాలతో శస్త్ర చికిత్స చేయించుకున్న విలేకరి వెంకన్నను పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక చేయూతనందించారు. ఆయన వెంట ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్,కిసాన్ పరివార్ మరిపెడ మండల కోఆర్డినేటర్లు ఎడెల్లి వెంకన్న, కారంపుడి వెంకటేశ్వర్లు, సీరోల్,నర్సింహులపేట కో ఆర్డినేటర్లు విష్ణు నాయక్, గణేష్,శంకర్ నాయక్,కురవి కో ఆర్డినేటర్లు శివ వర్మ నాయక్,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్





**- అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శనిగరం నుండి కమలాపూర్ వరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర**

**- పాదయాత్రను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు**

కమలాపూర్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య :- ప్రపంచ మేధావి భారతదేశ దిక్సూచి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనిగరం గ్రామం నుండి కమలాపూర్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ప్రారంభించారు. సుమారు 7 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర నిర్వహించి కమలాపూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గొప్ప మహనీయుడి జయంతిని పురస్కరించుకొని యువజన కాంగ్రెస్ ఈ పాదయాత్ర నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలతో ముందుకు వెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే బీసీల రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ చేయడమే నిదర్శనం అన్నారు. యువజన కాంగ్రెస్ మరింత ఉత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ఇంటింటికి చేరవేసేలా ముందుకు సాగాలన్నారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మనుషుల్ని మనుషులుగా చూడని ఈ దేశంలో మనుషులంతా సమానమేనని, తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించిన మహోన్నతమైన వ్యక్తి భీమ్ రావ్ అంబేద్కర్ అని కొనియాడారు. అంతటి గొప్ప మహనీయుడి కోసం ఎంత చేసినా తక్కువేనన్నారు. ప్రపంచ ఆరుగురు మేధావుల్లో అంబేద్కర్ ఒకరిని అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక విగ్రహాలు ఉన్న వ్యక్తి అంబేద్కర్ ఒక్కరేనని తెలిపారు. సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎన్నో అవమానాలు, కుల వివక్షతను ఎదుర్కొని దేశంలో ఎన్నో సంఘసంస్కరణలకు ఆద్యం పోసిన మహానుభావుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించి బడుగు బలహీన వర్గాల గుడిసెల్లో వెలుగులు నింపిన బహుజన బాంధవుడు అంబేద్కర్ అని అన్నారు. నేటితరం వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ఈ సమాజంలో కుల వివక్షతకు, కుల నిర్మూలనకు వ్యతిరేకంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటి మహనీయునిపై నిండు లోక్ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. భారత రాజ్యాంగంపై భారతీయ జనతా పార్టీ కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించి ప్రతి గడపకు భారతీయ జనతా పార్టీ చేస్తున్న కుట్రలను చేరవేయాలని సంకల్పంతో నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్తూ భారత రాజ్యాంగం పై జరుగుతున్న దాడులను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ ఐలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు బాలసాని రమేష్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్,సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి,రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశా కిరణం



**చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయులు. డా.బి ఆర్ అంబేద్కర్.**

**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా: రామచంద్రనాయక్.**

కురవి ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ (సూర్య): అణగారిన వర్గాల ఆశా కిరణం ,భారత రాజ్యాంగాన్ని రచించి పేద ప్రజల చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన మహనీయులు అణగారిన వర్గాల ఆశా కిరణం డా. బి ఆర్ అంభేడ్కర్ అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా: రామచంద్రనాయక్ అన్నారు.సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కురవి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూభారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నీరాజనాలు అందుకుంటున్న మహనీయులు అంభేడ్కర్ అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణయాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి,గొల్లపల్లి రజనీకాంత్,రాజేందర్ నారాయణ, లక్ష్మణ్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు దడిగల శరత్,కొర్ని అనిల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే శక్తులను ఎదుర్కోవాలి.

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.




కురవి ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ (సూర్య):భారత రాజ్యాంగ స్ఫూర్తి కి, లౌకిక, ప్రజాస్వామ్య సూత్రాలకు భంగం కలిగించే ప్రతిఘాతక శక్తులను ఎదుర్కోవడానికి ప్రజలు సన్నద్ధం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. సోమవారం కురవి సిపిఐ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి 134వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక వర్గానికో మతానికో ప్రాంతానికో సంబంధించిన వ్యక్తి కాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న, కన్నె వెంకన్న, కలగూర నాగరాజు ,బొల్ల%శీ% ఉప్పలయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు




ఆత్మకూరు,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య): ఆత్మకూరు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి పండ్లు స్వీట్లు పంపిణీ చేసుకొని బాబా సాహెబ్ పేరున కేక్ కట్ చేసుకోని కేక్ పంపిణీ చేసుకుంటూ నినాదాలతో మారు మోగించారు .ఈ కార్యక్రమంలో బరుపట్ల యుగేందర్ పెరుమాండ్ల శివ కోగిల లక్ష్మణ్ కోకిల కొమురయ్య తనుగుల నరేష్ తనుగుల కుమార్ నాగెల్లి కిరణ్ కుమార్ కోగిల మొగిలి కోకిల సదానందం కోకిల రవీందర్ కొమ్ము ఇందిర నాగేల్లి సాయి మంద సుధాకర్ జన్ను సాంబయ్య జన్ను కోటి, శివ మొదలగు నాయకులు మహిళలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పర్టిలైజెర్ షాపును ప్రారంభించిన ప్రభుత్వ విప్.



కురవి ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలము ఎలుకచెట్టు తండా గ్రామం మేగ్యా తండాకు చెందిన బాణోత్ సురేష్ కురవి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ఫర్టిలైజర్ షాపును సోమవారం డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గార్లపాటి వెంకట్ రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోత్ రవి నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు శ్యామల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్
### - బాబా సాహెబ్ ఆశయ సాధనకు కృషి చేయాలి
### - ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్



మరిపెడ,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య):అణగారిన వర్గాల అభ్యున్నతికి,దేశంలో ప్రజాస్వామ్య ఏర్పాటుకు బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మరిపెడ మండలంలోని అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపెద్దల సహకారంతో బురహాన్ పురం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ 32డిగ్రీలు చదివిన మహాజ్ఞాని అని,సమాచార వ్యవస్థ పటిష్టంగా లేని ఆరోజుల్లోనే ప్రపంచంలోని పలు దేశాల రాజ్యాంగాలను చదివి క్రోడికరించి భారతదేశ రాజ్యాంగాన్ని రచించిన మేధావి అని కొనియాడారు. నేడు భారత దేశంలోని అన్ని వర్గాల వారికి సమాన హక్కులు,సమాన చట్టాలను రూపొందించి,సామాజిక అసమానతలు తొలగించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.ఆయన స్ఫూర్తితో అన్ని వర్గాల వారు ముందుకు సాగాలని అన్నారు.తొలుత మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డితో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,కోట వెంకటరెడ్డి,నల్లు శ్రీకాంత్ రెడ్డి,మంచ వెంకట నరసయ్య,సోమయ్య అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆనందోత్సాహాలతో బాబా సాహెబ్ జయంతి వేడుకలు



ఆత్మకూరు , ఏప్రిల్ 14 , మేజర్ న్యూస్ (సూర్య):బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమసమాజ స్వాప్నికులు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా. బి ఆర్. అంబెద్కర్ గారి 134 వ జయంతి వేడుకలు ఆత్మకూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఆర్ అంబెద్కర్ యువజన బృందం ఆధ్వర్యంలో మండల స్థాయి గ్రామ స్థాయి ప్రజలు అంబేద్కర్ గారికి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి ఘణనివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పర్వతగిరి రాజు బరుపట్ల కిరీటి మంద రవి సంగే మహేందర్ కానుగంటి సంపత్ కుమార్ నాగేల్లి సామెల్ గుండెబోయిన బిక్షపతి నత్తి చందర్ బరుపట్ల అయోధ్య నాగెల్లి రాజు కోగిల కోర్నెల్ కోమండ్ల చంద్రారెడ్డి మిరియాల కుమార్ కొమ్ముల శ్రవణ్ కుమార్ జన్నారపు కర్ణాకర్ గంగినేని సతీష్ వడ్డేపల్లి ప్రసాద్ చిమ్మని దేవరాజ్ నత్తి కరుణాకర్ బొల్లె శ్రీనివాస్ తనుగుల శంకర్ దుగ్యాల రమేష్ నాయవ్యాధి తనుగుల సన్నీకుమార్ పెరుమండ్ల దయాకర్ పెరుమాండ్ల డానియల్ తదితరులు పాల్గొన్నారు

## అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి



కాజీపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణంలోని బాపూజీ నగర్ చౌరస్తాలో కాజీపేట అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు సిలువేరు విజయభాస్కర్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిలువేరు విజయభాస్కర్ మాట్లాడుతూ తన జాతి ప్రజల లో చైతన్యాన్ని మేలుకొలుపుతూ నే మరో ప్రక్క మనువాదుల తో పోరాటం చేశారు. రాజ్యాంగంలో జాతి మత కుల లింగ బేధాలు లేకుండా భారత జాతి ప్రజలందరికీ స్వేచ్ఛ స్వతంత్రం సమానత్వం సంపూర్ణ హక్కులు కలిగించారు. అంటరానితనాన్ని రూపుమాపి సాంఘికంగా ఆర్థికంగా సంఘంలో ఎదుగుదల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం భారత దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మనుధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగం గా నెలకొల్పే ప్రయత్నం చేస్తుంది. ఈ ప్రయత్నాన్ని సమస్త దేశ ప్రజలు సంఘటితమై ఎదుర్కోవాలని విజయభాస్కర్ అన్నారు. షెడ్యూల్డ్ కులాల ఎ బి సి డి వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టి అసెంబ్లీలో ఆమోదించి అంబేద్కర్ జయంతి రోజున ఎస్సీ వర్గీకరణ అమలు పరిచిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మా అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘం నాయకులు మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, ఉపాధ్యక్షులు సల్లూరి నాగేశ్వరరావు, భుషపాక శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి దుప్పటి శివకుమార్, కోశాధికారి జేరిపోతుల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి కాలేశ్వరి సుదర్శన్, సలహాదారులు కొండేటి మనోహర్, మహిళా అధ్యక్షురాలు కాలేశ్వరం రేణుక, కార్యదర్శి ఎనగందుల మాలతి, పూల ఉమా, మాతంగి స్వామి, గుర్రపు యాదగిరి, పోగల చంద్రశేఖర్, కటారి శ్రీనివాస్, ఈసంపల్లి మధుకర్, శ్రీనివాస్, గాజుల ప్రసాద్, నర్మెట్ట మధుకర్, కట్కూరి హంసరాజ్, బి వెంకటేశ్వర్లు, జి తిరుపతి, బన్నీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



కాజీపేట ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని బోడగుట్ట ప్రాంతంలో బోడగుట్ట అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గూడెపు కుమారస్వామి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడగుట్ట అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు జంగమ్మ బాబురావు, కార్యదర్శి కొంగరి శ్రీనివాస్, కోశాధికారి దాగిల్ల కుమార్, ఈ సారపు సత్యనారాయణ, బండి యాదగిరి, బలిజ ముత్యాలరావు, గూడెపు భద్రయ్య, మహమ్మద్ అప్జల్, గంగుల రాజిరెడ్డి, మహమ్మద్ అజ్గర్, దొంగల కుమార్, మహిళలు బోడగుట్ట గ్రామ ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నడికుడలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి..





నడికుడ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండల కేంద్రంలో డి ఆర్ డి ఏ మరియు ఎస్ ఈ ఆర్ పి పౌర సరఫరాల శాఖ%�d% నడి కూడ శ్రీ వెంకటేశ్వర గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% తేమ శాతం ఉండాలి అని అన్నారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీను. నడికుడ తహసిల్దార్ నాగరాజు .మండల పరిషత్ అభివృద్ధి అధికారి విమల. ఏపిఎం రమాదేవి. పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నాగారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

### పాల్గొన్న డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్..



పరకాల రూరల్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య:భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల మండలం నాగారం గ్రామం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్ పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజ భద్రయ్య హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబు యాదవ్ , బీజేపీ సీనియర్ నాయకులు%d%ఈ కార్యక్రమ కన్వీనర్ కొమ్మిడి మహేందర్ రెడ్డి, కార్యక్రమ కో కన్వీనర్ లు దుమల నగేష్, కునూరు విరస్వామి ,జనరల్ సెక్రటరీ జంగిలి రాజేందర్ రావు ,కోశాధికారి ఎదునూరి లింగయ్య ,సీనియర్ నాయకులు గుండబోయిన నర్సయ్య, పుచ్చకాయల మల్లారెడ్డి ,బీజేవైఎం నాయకులు కాసగాని సాయి కుమార్ ,బూత్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బిక్షపతి, గొట్టె మొగిలి, పైడిపెల్లి మాజీ సర్పంచ్ సురేష్,పోచారం బూత్ అధ్యక్షులు గంపలపెళ్ళి రాజు, లక్ష్మీపురం బూత్ అధ్యక్షులు సంపత్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతివేడుకలు.









## మహోన్నతుడు బిఆర్ అంబేద్కర్

### ఆయా పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

కొత్త గూడ ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ (సూర్య) అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన బీఆర్ అంబేద్కర్ మహోన్నత నాయకుడని ఎమ్మార్పీఎస్, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు, ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు, నేతకాని సంఘం నాయకులు, కాంగ్రెస్, బి ఆర్ఎస్, బిజెపి,పార్టీ వివిధ సంఘాల నాయకులు అన్నారు. సోమవారం రోజున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మండలంలోని కాంగ్రెస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ ఆయా సంఘాల నాయకులు వేరు వేరుగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్, విగ్రహానికి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని అంబేద్కర్ త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య,చల్లనారాయణరెడ్డి, బానోత్ రూప్ సింగ్, సుంకర బోయిన మొగిలి, నోముల ప్రశాంత్ యాదవ్, లావణ్య వెంకన్న, వెలదండి వేణు, కాయితోజు ఉపేంద్ర చారి, గుమ్మడి సమ్మయ్య, కారోజు రమేష్, కాడబోయిన జంపయ్య, బి ఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, నెహ్రూ నాయక్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు, దాట నాగేశ్వరరావు,ఆదివాసి ఉద్యోగులసంఘం,నాయకులు వాసం వీరస్వామి,వట్టం సాయిలు, సుంచ సారయ్య, వాసం కిషిందర్, జె జ్జరి శివకృష్ణ, తుడుం దెబ్బ నాయకులు పూనమ్ సందీప్ మల్లెల సారయ్య, సిద్ద బోయిన భాస్కర్,పెనుక లక్ష్మయ్య, ఈసం సమ్మయ్య, ఏం పల్లి కృష్ణ,కల్తివెంకటేశ్వర్లు, నేతకాని సంఘం నాయకులు రాజంసారంగపాణి,ఎమ్మార్పీఎస్ నాయకులు, మిడతపల్లి యాకయ్య, గాదరి రాంబాబు, బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి మురళి, బిజెపిగిరిజనమోర్చావనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, మండల కార్యదర్శులు, తోటకూరి మధు బోనాల ప్రవీణ్ చారి, వివిధ కుల సంఘాల నాయకులు ఆయా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యం ..





## నాగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి...

పరకాల రూరల్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య:రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల మండలం నాగారం గ్రామంలో డి ఆర్ డి ఏ మరియు ఎస్ ఈ ఆర్ పి పౌర సరఫరాల శాఖ%d% ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% తేమ శాతం ఉండాలి అని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీను .ఏపిఎం క్రాంతి. పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. మూడు మహిళా సంఘాల వివోల సంఘ సభ్యులు కాంగ్రెస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత.



కురవి ఏప్రిల్ 14,మేజర్ న్యూస్ (సూర్య):కురవి భద్రఖాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి
కేసముద్రం కు చెందిన ఈరసాని తిరుపతి రెడ్డి కుమారుడు కార్తీక్ రాజారెడ్డి లక్ష రూపాయల చెక్ ను సోమవారం ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ఈ వో సత్యనారాయణ కు అంద జేశారు. కార్యక్రమం లో వేద పండితులు శ్రీకాంత్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్, టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) కొత్తగూడ మండల అధ్యక్షులు, ఎస్ కె సల్మాన్ పాషా.



కొత్త గూడ ఏప్రిల్ 14, (మేజర్ న్యూస్ (సూర్య)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) మండల అధ్యక్షులు ఎస్ కె సల్మాన్ పాషా అన్నారు. సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కొత్త గూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సల్మాన్ పాషా మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజల జీవితాల వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్ అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనం ప్రజాస్వామ్య యుతంగాజీవించగలుగుతున్నామని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఐజేయూ జిల్లా నాయకులు, మహమ్మద్ అజ్మీర్, మండల కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, దామెర అశోక్,తదితరులుపాల్గొన్నారు

## ఇళ్ల కోసం పాత్రికేయుల నిరహార దీక్ష జిలా కలెక్టర్ స్పందించాలంటూ విజ్ఞప్తి



వరంగల్, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్, ఇళ్ల కోసం వరంగల్ తూర్పు జర్నలిస్టులు నిరాహార దీక్ష చేపట్టారు. దేశాయి పేట లక్ష్మీ టౌన్ షిప్ లో తమ కోసమే నిర్మించిన రెండు పడకల గదులను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేస్తే నిరాహార దీక్ష చేపట్టారు. జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ భవంతుల ఎదుటే నిర్వహించిన నిరాహార దీక్ష లో తూర్పు జర్నలిస్టులు పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు.

# సమాజంలో అంటరానితనాన్ని నిర్మూలించేందుకు డా. బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది





## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్

గూడూరు ఏప్రిల్ 14 మేజర్ న్యూస్( సూర్య) : సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అన్నారు సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన. మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ చిన్నతనం నుండే అనేక అవమానాలను భరిస్తూ పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించారని సమ సమాజాన్ని నిర్మూలనకు ఆయన చేసిన సేవ లు మరువలేనివని భారత రాజ్యాంగ నిర్మాణ చట్టాల అమలులో డాక్టర్ అంబేద్కర్ పాత్ర మరువలేనిదని నేటి సమాజం అంబేద్కర్ ఆశయాలకు కొనసాగిస్తూ ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తితో జాతీయ భావాలను కలిగి ఉండాలని ఆయన అన్నారు అనంతరం ఎక్సైజ్ ఎస్సై ఎస్ రాజేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆమె అన్నారు అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాట్లాడుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో గల నూతన అంబేద్కర్ విగ్రహ స్థాపనకు మండలంలోని నాయకులు అధికారులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి . మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎం వీరస్వామి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్.టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మండల కార్యదర్శి సూర గంగయ్య. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాస మల్ల రాములు. పేరాల సురేందర్. చప్పట్ల రాము.జిల్లా నాయకులు మండల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గౌరారంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఏప్రిల్ 14.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ నందు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళితుల అభ్యున్నతి కొరకు ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పొందిన 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి,ఆర్థిక పురోగతి పొంది నేడు స్వతహాగా 56 కుటుంబాల వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృతజ్ఞతా భావంతో ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామస్తులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు.మేళ తాళాలతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.విగ్రహావిష్కరణ అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయ సాధనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం వారు కూడా ఇబ్బంది పడకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నిత్యం పయనిస్తూ దళిత కుటుంబాల అభ్యున్నతే ధ్యేయంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా గౌరారం గ్రామంలోని 56 కుటుంబాల వారు స్వయం సమృద్ధి సాధించి ఆర్థికంగా పురోగతి పొంది,నేడు అందుకు కృతజ్ఞతగా డాక్టర్.అంబేద్కర్ విగ్రహాన్ని స్వయంగా ఏర్పాటు చేసుకోవడం అనేది గొప్ప విషయం అని అన్నారు. ఆనాడు దళితుల అభ్యున్నతి కొరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద గౌరారం గ్రామంలో 56 కుటుంబాల వారికి అందించి వారికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నాడు.ఎన్ని ఇబ్బందులు అవాంతరాలు ఎదురైనా ఎక్కడ వెనుకకి తగ్గకుండా విగ్రహావిష్కరణలో విజయం సాధించడం సంతోషకర విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేష్,గంగుల సత్యనారాయణ,దేవి వెంకన్న,వజ్జా భద్రయ్య,ఏనుగుల ఐలయ్య,రేఖ యాకయ్య,బానోత్ శీను,పాటి రేణుక,నెమలి ధనలక్ష్మి,తాటి వెంకన్న,యదనాల మహేశ్వరి,పరుచూరి వెంకటేశ్వర్లు,పూల వీరన్న,బద్దిపూరి వీరన్న,గుర్రం మురళి,కందుకూరి సుధాకర్, నిరుడు రవీందర్, పేరం నరేష్,గంగుల హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి...

కేసముద్రం, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ (సూర్య): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కేసముద్రం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తో పాటు పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ , వివిధ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కేసముద్రం మండలలో అంబేద్కర్ సంఘం భవనం నిర్మాణం కోసం రూ.కోటి 50 లక్షలు నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ కమిషనర్ కే. ప్రసన్న రాణి గారు, ఎస్ఐ మురళీధర్ రాజ్, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, వేముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలె పాక నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంతరావు, మహమ్మద్ అయుబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, తుంపిల్ల శ్రీనివాస్, దామరకొండ ప్రవీణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, పొదిల నరసింహారెడ్డి, గాంతి వెంకట్ రెడ్డి, యాకూబ్, కనుకుల రాంబాబు, మహేందర్, సమ్మయ్య గౌడ్, సామల నరసయ్య, సారయ్య, చెడుపేల్లి ఎలేందర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వల్లందాస్ రవి,వేల్పుగొండ ఏలియా, మందుల కృష్ణమూర్తి, సోమారపు మదార్, జల్లంపల్లి శ్రీను, జల్లే యాకాబ్రాం,దండు శ్రీను,జలంధర్,ఆనందం, నేరెళ్ల శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మంగపేట, ఏప్రిల్ 14, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలతో పాటు అంబేద్కర్ సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలను జరిపారు. మండలంలోని రమనక్కపేట, రాజుపేట, మంగపేట, తిమ్మంపేట తదితర గ్రామాల్లో అంబేద్కర్ సంఘం నాయకులు ఆయన చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.